Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 193 పేజీలు 8 వెల : 5 గురువారం 29 జనవరి 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ TV చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489




## మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

విమాన ప్రమాదంతో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం

పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి




## అమిత్ షాతో పవన్ భేటీ పలు కీలక అంశాలపై చర్చ

## కల్తీ నెయ్యిపై జగన్ బుకాయింపు

నిజనిర్ధారణ జరిగాక కూడా తప్పుదోవ పట్టించే ప్రకటనలు

సహచర మంత్రులతో సంభాషణలో లోకేశ్ అగ్రహం







## రాష్ట్రంలో జంగిల్ రాజ్ రాజ్యం

శాంతిభద్రతలు కుప్పకూలాయి

బరితెగింపులకు అడ్డుకట్ట లేకుండా పోయింది

రైల్వేకోడూరు ఎమ్మెల్యే వ్యవహారంపై జగన్ ఆగ్రహం

ఇలాంటి ఘటనలు సాగుతున్న చర్యలు లేవంటూ విమర్శలు



# టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల రుణ గ్యారెంటీ

తితిదే పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం ఇచ్చింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు ఆమోదం లభించింది. పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం ఇచ్చారు. ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదం ఇచ్చింది.

- ఎపి కేబినెట్ కీలక నిర్ణయాలు మొత్తం 35 అంశాలపై చర్చ
- పిపిపి మోడల్‌లో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ
- అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం
- డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం
- టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ
- అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్లు
- అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్

అమరావతి: ఏపీ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు. సీఎం చంద్రబాబుఅధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తితిదే లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది.సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత.. దానిపై స్పందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు.




## వెలిగొండ పూర్తి కాకుండానే ప్రారంభం

పోలీస్ పహారా మధ్య జగన్ ప్రారంభోత్సవం

వైకాపా విమర్శలపై పవర్ పాయింటం ప్రజెంటేషన్

ఆధారాలతో సహా వివరించిన మంత్రి నిమ్మల




## భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

వాగులో భక్తుల పుణ్య స్నానాలు

# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

ఖమ్మం: మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విభేధాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్రస్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు ప్రక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మున్సిపాలిటీ



బాధ్యులు తదేక దృష్టితో పనిచేసి, ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విజయాలను ఆయుధంగా మలచుకుని, ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులను ఆయన ఉత్సాహపరిచారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలిచి రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.. నగరాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని చెప్పారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

÷ఎన్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు భట్టి. తమ కేబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తుంది.. రాష్ట్ర భవిష్యత్తే తమ లక్ష్యమని అన్నారు. ప్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2047 విజన్ డాక్యుమెంట్

విడుదల చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తనకు కొన్ని సూచనలు చేశారని చెప్పారు. మంత్రులు తెలియజేసిన సమస్యలను తాను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. ప్రజాభవన్లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి భ్రమల్లో ఉండి పిచ్చి రాతలు రాస్తున్నారని ఫైర్ అయ్యారు భట్టి. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే ఇంకెవరిని కలుస్తారని ప్రశ్నించారు భట్టి.

సిఎం లేనప్పుడు ప్రధాన సమస్యలను చర్చించేందుకు తనతో కలిసినట్లు వెల్లడించారు.

ప్రజాభవన్ లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి రాతలు రాస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ÷ర్ అయ్యా రు. సీఎం రేవంత్ దేశంలో లేనందున మున్సిపల్ ఎన్నికలపై తనకు కొన్ని సూచనలు చేశారని తెలిపారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారని ఆ విషయాలను ముఖ్యమంత్రికి వివరించానని చెప్పారు. మంత్రులు డిప్యూటీ సీఎంను కలవకపోతే రాసే వారితో చూపించే వారితో కలుస్తారా? అని ప్రశ్నించారు. తమ క్యాబినెట్ ఉమ్మడి కుటుంబంలా పనిచేస్తోందని, అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర భవిష్యత్తు తమ అందరి ఆలోచన లక్ష్యం అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తులపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారని.. బల్దియాల్లోనూ అత్యధిక స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

'మున్సిపల్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాన్ని ప్రజాభవంలో చర్చించాం. నిజామాబాద్ పార్లమెంట్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొన్నిచోట్ల సమస్య ఎదురైనందున అందుకు సంబంధించిన మంత్రులు నాతో సమావేశం అయ్యారు. ప్రజాధరణ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవ చేయాలని కోరుకునేవారు కొన్ని ప్రాంతాల్లో ఎక్కువమంది మున్సిప ల్ టికెట్లను ఆశిస్తారు అందులో తప్పులే దు. ఆ జిల్లా ఇన్చార్జి మంత్రులు స్థానిక శా సనసభ్యులు సమష్టిగా నిర్ణయం తీసుకొని గెలుపు అవకాశాలు ఉన్న వారికి టికెట్లు కేటాయిస్తరు. సింగరేణి టెండర్ల అంశంలో పూర్తి ఆధారాలతో స్పష్టత ఇచ్చాను. ఇంకా అందులోనే తిరుగుతాను అంటే వాళ్ల కర్మ. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశాం. రేర్, క్యూర్ ప్యూర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభి వృద్ధి కోసం గ్లోబల్ సమ్మిట్ లో 2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశాం' అని తెలిపారు.

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ రాజ్యం

అమరావతి: రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయని, ఆంధ్రప్రదేశ్ జంగిల్‌రాజ్‌గా మారిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు, మనం ఏ సమాజంలో ఉన్నామో అర్థం కావడం లేదన్నారు. బరితెగింపునకు అడ్డుకట్ట లేకుండా పోయింది. విచ్చలవిడితనం ఊహించని స్థాయికి చేరింది అంటూ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏ స్థాయికి దిగజారారో అర్థం కావడం లేదని విమర్శించారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన మహిళను బెదిరించి, భయపెట్టాడని వైఎస్ జగన్ ఆరోపించారు. అలాగే ఆముదాలవలస ఎమ్మెల్యే వేధింపులు భరించలేక ఒక మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, సత్యవేడు ఎమ్మెల్యే మహిళపై అత్యాచారం చేసి అధికార బలంతో కేసును క్లోజ్ చేయించుకున్నారని జగన్ పేర్కొన్నారు. మంత్రి సంధ్యారాణి పీఏపై ఫిర్యాదు చేసిన బాధిత మహిళను అరెస్టు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. మరో మంత్రి వాసంశెట్టి సుభాష్ రికార్డింగ్ డ్యాన్సుల వ్యవహారాన్నీ ఆయన ప్రస్తావించారు. ఇక, చంద్రబాబు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళు పూర్తయ్యాయని, మూడు బ్జడెట్లు పెట్టినా ప్రజలకు ఒక్క మంచిపని కూడా జరగలేదని జగన్ విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ప్రతి హామీని అమలు చేశామని గుర్తుచేశారు. కోవిడ్ వంటి సంక్షోభంలోనూ ఏ పథకాన్నీ నిలిపివేయలేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ రద్దయ్యాయని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అబద్ధాలని తేలిపోయాయని విమర్శించారు. గ్యాస్ సిలిండర్ల నుంచీ మద్యం వరకు ప్రతి రంగంలోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఐదేళ్లలో రూ. 3. 32 లక్షల

కోట్ల అప్పులు మాత్రమే చేశామని, అందులో రూ. 2. 73 లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళ్లాయని జగన్ తెలిపారు. కానీ చంద్రబాబు రెండేళ్లలోనే రూ. 3 లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో చెప్పాలని ప్రశ్నించారు. దోచుకో,పంచుకో,తిను' అన్న విధానమే ప్రస్తుతం నడుస్తోందని ఆరోపించారు జగన్.. ఇసుక, మద్యం, ఖనిజాల రంగాల్లో విస్తృత అవినీతి జరుగుతోందని, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం చంద్రబాబు మరియు ఆయన అనుచరుల జేబుల్లోకి వెళ్తోందన్నారు. బెల్టుషాపులు, మద్యం షాపులు అధికార పార్టీ నేతల ఆధీనంలో ఉన్నాయని విమర్శించారు జగన్.. గత ఎనిమిది త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చదువులు మానేస్తున్నారని, వసతి దీవెన నిధులు విడుదల కాలేదన్నారు. గోరుముద్ద పథకంలో నాణ్యత లోపించడంతో హాస్టళ్లలో కల్తీ ఆహారం వల్ల ప్రాణాలు పోతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా నిర్వీర్యమైందని, రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, యూరియా కూడా అందుబాటులో లేదన్నారు. రాబోయే కాలంలో ప్రజల మధ్యే ఉంటూ 150 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపడతానని జగన్ ప్రకటించారు. గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తామని, జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఈసారి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఫుట్‌బాల్ తన్నినట్టు తంతారు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

# వెలిగొండ పూర్తి కాకుండానే ప్రారంభం

అమరావతి: వెలిగొండ పనులు పూర్తి కాకుండానే అప్పట్లో జగన్ ప్రారంభించారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పోలీసుల పహారా మధ్య జాతికి అంకితం చేశారన్నారు. నిర్వాసితులను అడ్డుకుని మరీ వెలిగొండను జగన్ ప్రారంభించారని తెలిపారు. అప్పటి పరిస్థితులు చూసిన ఎవరికైనా వెలిగొండ పూర్తి కాలేదని అర్థమైందన్నారు. ఈ ఏడాదిలోగా వెలిగొండ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టులో ప్రస్తుతం జరుగుతున్న పనులపై మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైకాపా నేతలు కామెంట్లు చేస్తున్నారు. ప్రాజెక్టులో ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగులో ఉన్నాయి. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో మంత్రి వెల్లడించారు. వెలిగొండ ప్రాజెక్టుపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి సాక్ష్యాలతో సహా కౌంటర్ ఇచ్చారు బుధవారం మీడియాతో మాట్లాడిన మంత్రి..

వెలిగొండ ప్రాజెక్టులో ఇప్పటికీ జరుగుతున్న పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వెలిగొండ నిర్మాణం పూర్తి అయిపోయిందని.. జగన్ మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును ఎప్పుడో జాతికి అంకితం చేశారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. ఇంకా వేల కోట్ల రూపాయల పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తోందని ఫొటోలు, వీడియోలతో నిమ్మల వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి కాకుండానే పరదాల మాటున జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు వెలిగొండను జాతికి అంకితం చేసినట్టు డ్రామాలాడారని విమర్శలు గుప్పించారు. జాతికి అంకితం పేరుతో ప్రకాశం జిల్లా ప్రజలను జగన్ మోసం చేశారన్నారు. క్రెడిబిలిటీ కోల్పోయిన జగన్ మోహన్ రెడ్డి క్రెడిట్ చోరీ గురించి మాట్లాడుతున్నారంటూ విరుచుకుపడ్డారు. వెలిగొండతో పాటు ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టులపై దమ్ముంటే అసెంబ్లీలో చర్చించాలని జగన్మోహన్ రెడ్డికి సవాల్ విసిరారు మంత్రి నిమ్మల. టన్నెల్ ఏర్పాటు, హెడ్ రెగ్యులేటర్లు, ఫీడర్ కెనాల్ వంటి పనులు ఇంకా జరుగుతున్నాయని, ఇవన్నీ పూర్తి అయితేనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అయినట్టు భావించాలని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# కల్తీ నెయ్యిపై జగన్ బుకాయింపు

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాపాపం చేసి కూడా బుకాయించు కోవటం జగన్ కే చెల్లిందంటూ వ్యాఖ్యలు చేశారు. కేబినేట్‌కు ముందు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రులతో లోకేశ్ అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి అంశాన్ని ప్రస్తావించారు. పవిత్రమైన తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయ్యాక కూడా నివేదికను వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని జగన్‌పై ఫైర్ అయ్యారు. పాలే లేని కల్తీ నెయ్యిని సృష్టించి దేవుడి ప్రసాదాన్ని అపవిత్రం చేయటం క్షమించరాని నేరమన్నారు. వందలకోట్ల కుంభకోణానికి పాల్పడటమే కాకుండా అసత్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వైసీపీ కుట్రలను ధీటుగా తిప్పికొట్టడంతో పాటు వారి భాగోతాన్ని ప్రజల్లోనే ఎండగడదామని మంత్రులతో జరిగిన సమావేశంలో నారా లోకేశ్ సూచించారు. ÷ూగా.. తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ ఇటీవల తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ చార్జ్‌షీట్‌లో 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు కూడా ఉన్నారు. 2019 నుంచి 2024 వరకు రూ. 235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి ఉపయోగించారని సిట్ దర్యాప్తులో తేలిన సంగతి తెలిసిందే.

# మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

ముంబై: మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో–పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది,

# అమిత్ షాతో పవన్ భేటీ

## పలు కీలక అంశాలపై చర్చ

న్యూఢిల్లీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిల్లీ పర్యటనలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను పవన్ కలిశారు. పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. పిఠాపురం ఆధ్యాత్మికంగా ముఖ్య పట్టణమని.. అమృత్ స్కీం కింద మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని కోరారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని విన్నవించారు. సేతు బంధన్ పథకం కింద మంజూరు చేసిన రోడ్డు ఓవర్ బ్రిడ్జిని పీఎం గతిశక్తి పథకం పరిధిలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది 2030 జాతీయ రైలు ప్రణాళికకు అనుగుణంగా లెవల్ క్రాసింగులు తొలగించేందుకు, ట్రాఫిక్ నియంత్రణకు సహకరిస్తుందని తెలిపారు. వీటితోపాటు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు రైల్వే ప్రాజెక్టుల గురించి పవన్ చర్చించారు. అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినందుకు పవన్ కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కీలక వివరాలను వెల్లడించారు. కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్‌ను కలిసినట్లు పేర్కొంటూ, రాష్ట్రంలోని పలు ముఖ్యమైన రైల్వే ప్రాజెక్టులపై చర్చించినట్లు తెలిపారు. మరో కీలక సమావేశం గురించి కూడా పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో వెల్లడించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఆయన నివాసంలో సమావేశం జరిగిందని తెలిపారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న సమస్యలు, ప్రజలకు పరిపాలనకు సంబంధించిన అనేక ముఖ్యమైన అంశాలపై సమగ్రంగా చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉప్పాడ సముద్ర రక్షణ గోడకు సంబంధించిన ప్రతిపాదనను జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సాంకేతిక సలహా కమిటీ ముందు సమర్పించేందుకు కాకినాడ జిల్లా పరిపాలనకు అవకాశం కల్పించినందుకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు పవన్ కళ్యాణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

న్యూఢిల్లీ: దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు. దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్టీ స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ. 12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్‌ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొనివెళ్లారు.

# సుప్రీం ఆదేశాలతో అనర్హతపై స్పీకర్ విచారణ



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల అంశంపై సుప్రీంకోర్టు సీరియస్ కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగం పెంచారు. ఇందుకు సంబంధించి తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 30వ తేదీన ఉదయం స్పీకర్ కార్యాలయంలో హాజరు కావాలని దానం నాగేందర్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి కూడా నోటీసులు అందాయి. ఇందులో భాగంగా ఉదయం 10:30 గంటలకు బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుండగా.. మధ్యాహ్నం 12:00 గంటలకు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరగనుంది. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో జాప్యం జరుగుతోందని భావించిన సుప్రీంకోర్టు ఈ నెల 19న స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. చర్యలు తీసుకోకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో, స్పీకర్ పెండింగ్‌లో ఉన్న ముగ్గురు ఎమ్మెల్యేలుదానం నాగేందర్, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఇప్పటికే అరికపూడి గాంధీ సహా మరో ఏడుగురికి 'క్లీన్ చిట్' లభించిన సంగతి తెలిసిందే. అయితే మిగిలిన ఎమ్మెల్యేలతో పోలిస్తే దానం నాగేందర్ కేసు భిన్నమైనది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బి–ఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారు. ఇది స్పష్టమైన ఫిరాయింపు కిందకు వస్తుందని.. అందుకే ఆయనపై అనర్హత వేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే, దానం తన ఎమ్మెల్యే పదవిని కోల్పోతారు. మరోవైపు స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే.. దానం నాగేందర్ తన పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్తారనే ప్రచారం కూడా గట్టిగా సాగుతోంది.

# బోధనలో నాణ్యత పెరగాలి

## ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన

## విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష


హైదరాబాద్:ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రొఫెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటీవేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజిబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్ లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలల స్థాయిలో కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించాలని, ఃఇట కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలలో బోధన చేయించాలని, విద్యార్థులలో ఆసక్తి, నైపుణ్యాలు పెంచే విధంగా అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మార్గదర్శకులతో తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుందని అన్నారు.

సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా , పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

## వాగులో భక్తుల పుణ్య స్నానాలు



ములుగు:ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం అనవాయితీ గా వస్తుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జంపన్న వాగులో ఇసుకతో వన దేవతల ప్రతిమలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయ పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శివ సత్తుల పునకాలతో జంపన్న వాగులో 'పదివేల దండలే తల్లి అబ్బిస్సా అంటూ సమ్మక్క తల్లికి పబ్బతి పడుతూ పుణ్య స్నానాల ఆచరించి వన దేవతలకు ఓడి బియ్యం బంగారం సమర్పించి తమ మొక్కలను చెల్లించి తమ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇంటి ఇలవేల్పుగా ఆరాధిస్తున్నారు.

## నిత్య అన్నదాన పథకానికి విర్యాల దాతలు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



జనవరి 28వ తేదీన అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి నిత్య అన్నదాన వితరణకు శ్రీ యన్. అమరయ్య, అమరావతి వారు ఈ రోజు (28.01.2026) అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు శివప్రసాద్ తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**బేతంచే : ఉత్తేజిత ప్రతినిధి :**



ర్ల బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ను జిల్లాఎస్పీ సునీల్ షోరాన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ లో సిసి కెమెరాల రూమ్ ను , స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.మండలంలోశాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.అసాంఘిక కార్యకలాపాలైన మట్కా,జూదం,సారా,బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని,రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని సిఐ డి. వెంకటేశ్వరరావు,ఎస్ఐ రమేష్ బాబు,లను ఆదేశించారు.స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని అన్నారు.

## టిడిపి సెంట్రల్ పార్టీ ఆఫీసులో పార్లమెంట్ కమిటీ వర్క్ షాప్ లో

**: టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ఎండి జమీల్**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 28:**




నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాంద్ర శివనందరెడ్డి మరియు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ఆదేశాలమేరకు మంగళవారం మంగళగిరి టీడీపీ సెంట్రల్ పార్టీ కార్యాలయం లో పార్లమెంట్ కమిటీ వర్కుషాప్ లో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజేయింగ్ సెక్రటరీ శిఎస్ ఎండి జమీల్రి పాల్గొని బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ, "పార్టీ అగ్రనాయకత్వం అందించిన సూచనలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. క్రమశిక్షణతో కూడిన పనితీరుతో, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని మళ్ళీ ప్రగతి పథంలోకి తీసుకురావడానికి మేమంతా సైనికుల్లా పనిచేస్తాం. ఈ వర్క్ షాప్ మాలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని అన్నారు.

## విద్యార్థినీలకు విద్యతో పాటు క్రీడలు కీలకమే

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 28:**



లక్ష్మాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినీలు క్రీడలతోపాటు విద్యలో రాణించాలి విద్యతోపాటు ఉన్నత భవిష్యత్తు కోసం క్రీడలు కూడా కీలకమే అని విద్య కమిటీ చైర్మన్ చెవుల ప్రభావతి అన్నారు. పాఠశాలల్లో కల్చరల్ అకాడమిక్ అండ్ స్పోర్ట్స్ అన్యువల్ డే సెలబ్రేషన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు మంచి క్రమశిక్షణ మరియు విద్య చక్కగా నేర్చుకొని రాణించాలని స్పోర్ట్స్ నందు రాణించాలని కోరారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కలను ఆశలను నెరవేర్చాలన్నారు. గురుకుల ప్రిన్సిపాల్ అందుబాటులో ఉంటూ మనకు కావలసిన సదుపాయాలను సకాలంలో అందిస్తూ ప్రగతితో ముందుకు వెళ్లడానికి చక్కగా సహకరిస్తున్నారని కాబట్టి పిల్లలు చక్కగా చదివి పైకి రావాలని కోరారు. విద్యార్థినీలు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు అటు స్కూల్ కు మంచి మార్కులతో పాస్ అయి మంచి పేరు తీసుకురావాలనీ జిల్లా చిల్లస్థాయిలో మన స్కూల్ పేరు వినిపించాలన్నారు . అనంతరం స్పోర్ట్స్ లో డ్రైవ్ లో స్కూల్ ఫస్ట్ వచ్చినటువంటి విద్యార్థులకు బహుమతులను ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలోఎంఈఓ లు సుభాన్ , ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ , ఉపాధ్యాయురాలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నేడు భీష్మ ఏకాదశి

### విష్ణు సహస్రనామాలు బోధించిన శుభదినం

తిరుమల: మాఘ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశినే జయ ఏకాదశి అని పిలుస్తారు. గురువారం నాడు భీష్మ ఏకాదశి. ఇదే రోజున రవి యోగం కూడా ఏర్పడుతోంది. ఈశుభ దినాన గంగానదిలో స్నానం చేయడం శుభప్రదంగా భావిస్తారు. అంతేకాకుండా రోజంతా ఉపవాసం ఉండి శ్రీహరిని పూజించడం వల్ల మేలు జరుగుతుంది. ఏకాదశి వ్రతాన్ని ఆచరించడం వల్ల కష్టాలు, చింతలన్నీ తీరిపోతాయి. భీష్మ ఏకాదశి లేదా జయ ఏకాదశి అనేది హిందు సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన ఏకాదశి తిథి. అంపశయ్యపై ఉన్న భీష్ముడు ఈరోజున కృష్ణుడుని స్తుతించి మోక్షం పొందడం వల్ల దీనికి భీష్మ ఏకాదశి అని పేరు. భీష్మపితామహుడు ఇదే రోజున పాండవులకు చేసిన మహోపదేశం శ్రీ విష్ణు సహస్ర నామం. కాబట్టి ఈ భీష్మ ఏకాదశి తిథి రోజే శ్రీ విష్ణు సహస్రనామం జయంతిని కూడా జరుపుకుంటారు. అంపశయ్యపై ఉన్న భీష్మ పితామహుడు ఈ ఏకాదశి రోజున పాండవులకు శ్రీ విష్ణు సహస్రనామం అందించాడని పురాణ ప్రతీతి. అలాగే భీష్మ పితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో తన ప్రాణాలను వదిలి మోక్షం పొందిన రోజు కాబట్టి దీనిని భీష్మ ఏకాదశి అంటారు. ఇది ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుంది. దీనిని అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ రోజునే ఏకాదశి వ్రతం ఆచరించడం, శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవిని పూజించడం చేయాలి. భారత సంగ్రామం పూర్తి అయిన తర్వాత భీష్మపితామహుడు అంపశయ్యపైనే ఉండి పొయ్యాడు. ఎక్కడి వాళ్ళు వారి వారి రాజ్యాలకు వెళ్ళి పోయారు. సుమారు నెల రోజులు గడిచాయి, పాండవులు శ్రీకృష్ణుడు సల్లాపాలు ఆడుకొనే ఒక సమయంలో ఒక నాడు హటాత్తుగా శ్రీకృష్ణుడు పాండవులతో మాట్లాడుతూ ఆగిపోయాడు. పాండవులకు గాబరా వేసింది. ఏమైంది అని శ్రీకృష్ణుడిని అడిగారు. శ్రీకృష్ణుడు వారికి సమాధానం చెబుతూ 'మాంధ్యాతి భగవాన్ భీష్మః తపోమే తద్గతం మనః' కురుక్షేత్రంలో అంపశయ్యపై పవళించి ఉన్న భీష్మపితామహుడు నన్ను స్మరించు కుంటున్నాడు. అందుకే నామనస్సు అక్కడికి వెళ్ళి పోయింది. 'హే పాండవులారా! బయలుదేరండి, భీష్ముడి దగ్గరికి. ఎందుకంటే భీష్ముడు ఆస్తికాగ్రేసరుడు, ధర్మాలను అవపోశణం పట్టినవాడు. శాస్త్రాలను పూర్తిగా ఆకలింపు చేసిన మహనీయుడు. మానవాళి తరించడానికి కావల్సిన మార్గాలను స్పష్టంగా తెలిసిన మహనీయుడు. సులభంగా జీవకోటిని తరింపజేయడం ఎట్లానో అవగతం చేసుకొన్న మహనీయుడు. ధర్మ విషయంలో ఏ సంశయాలు ఉన్నా ప్రామాణికంగా తీర్చగలిగిన ఏకైక మహానుభావుడు. ఆయన దేహం నుండి నిష్క్రమించే సమయం ఆసన్నమవుతుంది. ఆయన అస్తమిస్తే లోకంలో ధర్మ సంశయాలని తీర్చే వ్యక్తులు ఎవ్వరూ ఉండరు. అందుకే సూక్ష్మ విషయాలను తెలుసుకుందురు రండి' అని భీష్మ పితామహుడి వద్దకు తీసుకు వచ్చాడు. భీష్ముడు సుమారు నెలన్నర నుండి అంపశయ్యపైనే ఉన్నాడు. స్వచ్ఛంద మరణం తెచ్చుకోగలడు, కాని ఆయన ఇన్ని బాధలు భరిస్తూ ఉండిపొయ్యాడు. ఉత్తరాయణం వరకు ఉండాలి అని అనుకున్నాడు. ఒక ఏకాదశి నాడు దేహం నుండి నిష్క్రమించాలని భగవంతుడిని తలచుకుంటున్నాడు. మనస్సులో శ్రీకృష్ణుడిని సాక్షాత్కరించు కోగలిగేవాడు ఆయన. తన హృదయ మందిరంలోనే శ్రీకృష్ణుడితో మాట్లాడగలిగే వాడు ఆయన. భీష్ముడు తనకి 'మాతా పితా భ్రాతా నివాసః శరణం సుహ్రుత్ గతిః గమ్యం సర్వం నారాయణః' అని అనుకున్న మహనీయుడు. ఆయనకు సర్వం శ్రీకృష్ణుడే అని విశ్వసించేవాడు. అందుకు ఆయన ఏనాడు మరణించినా భగవంతుడి సాయిజ్యం కలగక మానదు. చేసిన ప్రతి దోషం శరీరం పైనే రాసి ఉంటుందట! అది తొలగితే తప్ప సద్గతి ఏర్పడదట.

# బహుళ ప్రయోజనాల ఒప్పందం!



ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగు తోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ-భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డుకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఎ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూర్‌పను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది.ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్ము పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్-ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూ రోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, డిజటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు. ఇది భారత కంపెనీలకు ప్రయోజనం కలిగిస్తుంది. ఇలా పరస్పరం సుంకాల మినహాయింపు వల్ల మన ఉత్పత్తుకు కూడా ఎగుమతి మార్కెట్ లభిస్తుంది. ఇకపోతే యూరప్ దేశాల నుంచి భారత్‌కు వచ్చే వైన్, విస్కీ, వోడ్కా, బీర్ వంటివాటిపై 150శాతం వరకు దిగుమతి సుంకాలు ఉన్నాయి. క్యాన్సర్ ఔషధాలు, బరువు తగ్గించే మందులు సహా కీలక ఫార్మా ఉత్పత్తుల ధరలు 11 శాతం వరకు, వైద్య పరికరాలు ధరలు 25శాతం వరకు తగ్గుతాయి. మందుల తయారీకి వాడే ముడి పదార్థాల ధరలు తగ్గడం వల్ల దేశంలో ఫార్మా కంపెనీలకు ప్రయోజనం కలగనుంది.

విమానాలు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై భారత సుంకాలు తగ్గుతాయి. దీనితో యూరప్ నుంచి వచ్చే సంబంధిత ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. ఇక భారత్ నుంచి యూరప్ దేశాలకు వస్త్రాలు, తోలు ఉత్పత్తులు, ఆభరణాల ఎగుమతులు గణనీయంగా పెరుగుతాయి.బిస్కట్లు, పాస్తా, చాకొలెట్లు, పండ్ల రసాలు వంటి ప్రాసెస్డ్ ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్, ఇతర నూనెలపై సుంకాలు ఎత్తివేయడం వల్ల ధరలు తగ్గే అవకాశం ఉంటుంది. నిజానికి ఇదో పెద్ద విజయంగా, కీలక పరిణామంగా చూడాలి. ప్రపంచంతో పోటీపడి మన ఉత్పత్తులను అమ్ముకోవడానికి అవకాశం ఏర్పడింది. అమెరికా విధిస్తున్న టారిఫ్‌ల బెడద నుంచి ఉపశమనానికి ఈ ఒప్పందం కీలకం కానుందనడంలో సందేహం లేదు.

# పట్టపగ్గాలు లేని బంగారం వెండి ధరలు

**రూ.3,220 మేర పెరిగిన బంగారం**

**పదివేలు పెగిని 4లక్షలకు చేరిన వెండి**

**ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ**




ముంబై: బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. పరుగు ఆపకుండా ముందుకు సాగుతున్నాయి. బంగారం ధర పది గ్రాములకు రూ.3,220 మేర పెరిగింది. వెండి కిలోకు రూ.10 వేల మేర పెరిగింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,65,170కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,950 మేర పెరిగి రూ. 1,51,400కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,65,300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,51,550కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే కిలోకు పది వేల రూపాయల మేర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.4,00,00కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.3.8 లక్షలుగా ఉంది. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో బంగారం కంటే వెండి ధరలే హాట్ టాపిక్‌గా మారాయి. 2025 జనవరిలో కేవలం 30 డాలర్లు ఉన్న ఔన్సు వెండి ధర.. 2026 జనవరి నాటికి 115 డాలర్లు దాటేసి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. కేవలం 12 నెలల్లోనే 270 శాతానికి పైగా పెరగటం సామాన్యమైన విషయం కాదు. అయితే ఈ పెరుగుదల వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి? ఇది నిజమైన డిమాండా లేక కేవలం తాత్కాలిక బుడగనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో వెండి వినియోగం పెరగడంతో ధరలు పరుగులు తీస్తున్నాయని అంటున్నారు. వెండి విడిగా మైనింగ్ అయ్యే లోహం కాదు. ఇది జింక్ వంటి ఇతర లోహాలను తవ్వి తీసేటప్పుడు బై-ప్రొడక్ట్‌గా వస్తుంది. అందుకే డిమాండ్ పెరిగినంత వేగంగా సరఫరాను పెంచడం సాధ్యం కాదు. వెండిపై కేవలం పారిశ్రామిక డిమాండ్ మాత్రమే కాదు.. ఇన్వెస్టర్ల నుంచి వచ్చే 'ఇన్వెస్ట్‌మెంట్ డిమాండ్' కూడా ధరలను ఆకాశానికి చేర్చుతోంది. నవంబర్ 2025 నాటి 'సిల్వర్ ఇన్‌స్టిట్యూట్' నివేదిక ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టింది. పారిశ్రామిక వినియోగదారుల నుంచి వెండి డిమాండ్ 4 శాతం తగ్గిందని ప్రముఖ ఆర్థిక నిపుణులు గుర్తుచేశారు. కానీ.. మరోపక్క ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మార్కెట్‌లో డిమాండ్ ఏకంగా 225 శాతం పెరిగింది. అంటే ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీలో మెజారిటీ వాటా పెట్టుబడిదారులదే అది పారిశ్రామిక డిమాండ్ కంటే ఎక్కువని గుర్తించాలి. అంటే పరిశ్రమల కంటే రిటైల్ ఇన్వెస్టర్ల వల్లే సిల్వర్ రేట్ల బబుల్ క్రియేట్ అయ్యింది. వాస్తవానికి ఇన్వెస్టర్లు వెండి ఈటీఎఫ్-లను కొనుగోలు చేసినప్పుడు.. వెనుక ఉన్న ఫండ్ హౌస్‌లు భౌతికంగా వెండిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇది ధరలను మరింత పెంచుతోందన్నమాట. ఇదంతా ఫోమో వల్ల క్రియేట్ అయిన అనవరసరపు రేట్ల ర్యాలీ అని నిపుణులు తేల్చి చెబుతున్నారు. వెండి ధరలు పెరుగుతున్నాయని ఇప్పుడు కొత్తగా పెట్టుబడులు పెట్టేవారిని హెచ్చరించారు. వెండికి ఒక భయంకరమైన చరిత్ర ఉందని.. గతంలో ధరలు పడిపోయినప్పుడు దాదాపు 80-90 శాతం విలువను కోల్పోయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం షార్ట్-సెల్లర్లు తమ నష్టాలను పూడ్చుకోవడానికి చేసే ప్రయత్నాలు ధరలను పైపైకి నెడుతున్నాయని హెచ్చరించారు. వెండి ధరలు ప్రస్తుతం ఒక మ్యాడ్నెస్ స్థితిలో ఉన్నాయని చెప్పవచ్చు. పారిశ్రామిక అవసరాల కంటే పెట్టుబడిదారుల అత్యుత్సాహమే ధరలను నడిపిస్తోంది. కాబట్టి ఈ దశలో వెండిని కొత్తగా కొనడం కంటే, మార్కెట్ గమనాన్ని పరిశీలిస్తూ జాగ్రత్తగా ఉండటమే ఉత్తమం. ఒకవేళ ఇన్వెస్ట్ చేయాలనుకుంటే మీ రిస్క్ ఆధారంగా ఎంత వరకూ నష్టాన్ని తట్టుకోగలరో గమనించి లెక్కలు వేసుకుని ముందుకెళ్లాలని నిపుణులు చెబుతున్నారు.

## కాశ్మీర్‌లో భారీగా కురుస్తున్న మంచు శ్రీనగర్‌కు పలు విమానాలు రద్దు

శ్రీనగర్: జమ్ముూకశ్మీర్‌లో గత కొన్ని రోజులుగా మంచు కురుస్తుండటంతో భారీగా మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గందేర్‌బల్ జిల్లాలోని సోనామార్గ్‌లో మంగళవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పలు ఇళ్లు, రిసార్ట్‌లు, వాహనాలను మంచు కప్పేసింది. ఘటన తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రెస్క్యూ సిబ్బంది, స్థానిక అధికారులు అక్కడికి చేరుకొని.. సహాయక చర్యలు ప్రారంభించారు. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం లేదని అధికారులు వెల్లడించారు. మంగళవారం కశ్మీర్ అంతటా మంచు తీవ్రంగా కురిసిన క్రమంలో.. అధికారులు జమ్మూ-శ్రీనగర్ జాతీయరహదారిని మూసివేశారు. శ్రీనగర్ విమానాశ్రయంలో పలు విమానాలను రద్దు చేశారు. దీంతో అనేకమంది పర్యాటకులు అక్కడే చిక్కుకుపోయారు.

## ఇయూ ఒప్పందంతో ఆక్వారంగానికి ఎంతో మేలు

అమరావతి: ఈయూతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో తెలుగు రాష్ట్రాల్లోని పలు రంగాలకు ప్రయోజనం దక్కనుంది. ఈయూ దేశాల్లో సుంకాలను గణనీయంగా తగ్గించడంతో ఇక్కడి నుంచి ఎగుమతులు పెరగనున్నాయి. తెలంగాణకు సంబంధించి కీలకంగా ఉన్న ఫార్మా, ఎలకట్రానిక్స్, ఇంజనీరింగ్ పరికరాలు, వస్త్ర పరిశ్రమ లకు.. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి చేపలు, రొయ్యలు, ఇతర సముద్ర ఉత్పత్తులు, రసాయనాలు, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు ప్రయోజనం కలగనుంది. అంతేగాకుండా ఇరు రాష్ట్రాల్లోని ఫార్మా సంస్థలకు మందుల ముడి పదార్థాలు యూరోపియన్ దేశాల నుంచి తక్కువ ధరకే అందుతాయి. ప్రధానంగా ఇంతకాలం అమెరికా సుంకాలతో ఆక్వా రంగం కుదేలయ్యింది. ఇప్పుడు చేపలు, రొయ్యలు, ఇతర సముద్ర ఉత్పత్తులను మనం స్వేచ్ఛా ఎగుమతి చేసుకునే వీలు కలుగుతుంది.

# ఎమ్మిగనూరు పట్టణం 6వ వార్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు కన్వీనర్ పద్మ గారి పూరిగుడిసె కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జనవరి 28 బుధవారం పట్టణంలో 6ఆరో వార్డు నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన షార్ట్ సర్క్యూట్తో గుడిసె పూర్తిగా దగ్ధమైంది

ఈ ఘటనలో ఆమెకు చెందిన బట్టలు, గృహోపకరణాలు, సామాన్లు, దాచుకున్న నగదు కాలిపోవడంతో బాధితురాలు నిరాశ్రయ స్థితికి చేరుకున్నారు.సమాచారం అందుకున్న వెంటనే 6వ వార్డు వార్డు కౌన్సిలర్ యంకె శివప్రసాద్ గారు, పట్టణ ప్రధాన కార్యదర్శి కరే రాము, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరి, పట్టణ గ్రీవెన్స్ అధ్యక్షులు నరసింహులు తదితరులు సంఘటన స్థలాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితురాలిని ఆదుకోవాలని, అలాగే ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ విచారణ చేపట్టి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కష్టకాలంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పద్మ గారికి అండగా ఉంటుందని వారు తెలిపారు.

# నాగేశ్వర రెడ్డి...మౌనమేలనోయి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు జనవరి 28 బుధవారం పట్టణంలో మిలటరీ కాలనీలో పేదల స్థలం కబ్జా అయ్యిందని బాధితులు కబ్జాకు బజారి, అప్నా బజార్ శేఖర్ కారణమని షోషల్ మీడియాలో ప్రకటించారు. బజారి వైఎస్ఆర్ పార్టీకి అప్నా బజార్ శేఖర్ తెలుగుదేశం పార్టీకి చెందిన వారని అందరికీ తెలిసిందే. ఈ ఆరోపణలపై ఆ ఇద్దరు గాని రెండు పార్టీలు గానీ స్పందించలేదు, ఖండించలేదు.¯ూ= పార్టీ మాజీ ఎంపీ బుట్టా రేణుక కబ్జా స్థలం లోకి వెళ్లి బాధితులకు మద్దతు ప్రకటించి తన సామాజిక, రాజకీయ బాధ్యతను ప్రకటించుకుంది. దీంతో బజారొ¯ూ= పార్టీ లో తన వర్గం కాదని పరోక్షంగా చెప్పినట్టుగా ఉంది. మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి కూడా ఇదే పద్దతిలో ప్రవర్తిస్తే పట్టణంలో కబ్జాదారులకు గట్టి ప్రతిఘటన ఇచ్చినట్టు అయ్యేది. అధికారపార్టీ ఎమ్మెల్యే నాగేశ్వర రెడ్డి ఈ కబ్జా పై పూర్తి స్థాయిలో మౌనంగా ఉండటం సరికాదు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడి పై కబ్జా ఆరోపణలు వస్తే నాగేశ్వర రెడ్డి



మౌనంగా ఉండటం తెలుగుదేశం పార్టీకి ఆయనకు చెడ్డపేరు తప్పదు. దీన్ని పార్టీ తీవ్రంగా పరిగణించాలి. ఇప్పటికైనా నాగేశ్వర రెడ్డి స్పందించి బాధితులకు అండగా నిలచి అధికారుల పై చర్యలు తీసుకోవాలి. రెండు పార్టీలు కబ్జాకు కారకులైన వ్యక్తులను పార్టీల నుండి బహిష్కరించాలి. లేకపోతే పట్టణం కబ్జాల నాయకత్వానికి బలికావాల్సివస్తుంది. ఎక్కడ కబ్జా జరిగినా ప్రజలు కబ్జా నాయకత్వాన్ని వ్యతిరేకించి, బహిర్గతం చేయాలి. కోనేరు నాగేంద్ర ప్రసాద్.

# కోటేకళ్ మరియు సొగనూరు గ్రామంలో పొలం పిలుస్తోంది నిర్వహించడం అయినది. ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి..

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**





ఎమ్మిగనూరు జనవరి 28 బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం కోటేకళ్ మరియు సొగనూరు రైతు సేవ కేంద్రంలో నిర్వహించడం అనేది ఇందులో భాగంగా అలాగే ఈ రబీ సీజన్లో మినుముల పంట సాగు చేశారు. ఈ పంటకు నల్ల జీడ ఆశించడం గమనించడమైనది. దీనివల్ల ఆకులు కుచించుకోనిపోయి చిన్నవిగా మారిపోతాయి. ఈ నల్ల జీడ నివారణకు ప్రాఫినోఫాస్ 2 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలుపుకొని, అలాగే ఈ మందు ద్రావణంలో 0.5 మిల్లీ లీటర్లు జిగురు ఒక లీటర్ నీటి కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. అలాగే తెల్ల దోమ వల్ల ఆకుముడుత గమనించడమైనది. ఈ ఆకు ముడుత నివారణకు డైఫిన్ థు రియాన్ 1.5 గ్రాములు ఒక లీటర్ ని కలుపుకొని పిచికారి చేసుకోవాలి. అలాగే గూడు మరియు తెల్ల దోమ నివారణకు డైఫిన్ థురియాన్ మరియు బైఫెన్ థురియాన్ 1.25 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలి.. ఈ కార్యక్రమానికి శోభనూరు గ్రామ అధ్యక్షుడు జగదీష్, రాఘవేంద్ర, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గౌస్ పీర్, కోటేకల్ గ్రామ అధ్యక్షుడు, నాగరాజు మరియు రైతులు పాల్గొన్నారు,నరసింహుడు ఖవశీ లు ,ఋఋ మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు..ఎం.శివ శంకర్.మండల వ్యవసాయ అధికారి.ఎమ్మిగనూరు.

# ఐ కేర్ డెంటల్ క్లినిక్‌లో డెంటల్ డిజిటల్ ఇంట్రా ఓరల్ ను ప్రారంభం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 28 :**

నందికొట్కూరు పట్టణంలోని ఐ కేర్ డెంటల్ క్లినిక్?లో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ డిజిటల్ ఇంట్రా ఓరల్ను పట్టణ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ లాయర్ జాకిర్ హుస్సేన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐ కేర్ డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో ఆర్.ఎం.పి డాక్టర్లకు ఉచితంగా డెంటల్ హెల్త్ కార్డులను క్లినిక్ డాక్టర్ హరి ప్రసాద్ తో కలిసి పంపిణీ చేయడం జరిగింది.





ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎండీ జమీల్, పట్టణ టీడీపీ మహిళా అధ్యక్షురాలు డా. మీనాక్షి దేవి, కౌన్సిలర్లు శాలి బాషా, అబ్దుల్లా, ఆర్ట్ శ్రీను, పట్టణ టీడీపీ కార్యదర్శి గోవర్ధన గిరి, వార్డు ఇంచార్జీలు శ్రీకాంత్ గౌడ్, వడ్డే శ్రీనివాసులు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన



నాయకులు, నూతన సాంకేతికతతో కూడిన డెంటల్ డిజిటల్ ఇంట్రా ఓరల్ సేవలు పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అలాగే ఉచిత డెంటల్ హెల్త్ కార్డుల పంపిణీ ప్రజారోగ్యానికి దోహదపడే మంచి కార్యక్రమము అని అన్నారు.

# జిల్లాలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు సమిష్టి కృషి చేయాలి

**9వేల విద్యార్థులు తిరిగి బడికిబాల్యవివాహం వద్దని చెప్పండిజిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



గోనెగండ్ల జనవరి 28 బుధవారం మండలంలోని గ్రామాలు తో కలిసి రాబోయే 10వ పదో తరగతి ఉత్తర్నేత సాధించాలని కలెక్టర్ సిరి కర్నూలు, జనవరి 28:- రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెంచేందుకు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశించారు.. బుధవారం గోనెగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి, మంచి మార్కులు సాధించాలని ప్రోత్సహించారు. ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం సాయంత్రం వేళల్లో గంట లేదా గంటన్నర పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల మార్కులను క్రమం తప్పకుండా యాప్?లో అప్?లోడ్ చేసేలా తీసుకోవాలన్నారు.అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలిస్తూ కూరగాయల నాణ్యత సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు..వంట సిబ్బందిని మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.పాఠశాలలో పారిశుధ్యం నిర్వహణ, టాయిలెట్ మెయింటెనెన్స్ , మిడ్ డే మిల్స్ సక్రమంగా ఉండాలన్నారు. తల్లి తండ్రులు పెళ్లి చేసుకోమని వత్తిడి చేస్తే బాల్య వివాహం వద్దని చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ..పాఠశాలలో టాయిలెట్ల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, త్వరితగతిన మరమ్మతుల పనులు చేపట్టి పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో వలస వెళ్ళిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం జరిగిందన్నారు...గత సంవత్సరాల ఫలితాలను సబ్జెక్ట్ వారీగా విశ్లేషించి తక్కువ ఉత్తీర్ణత శాతం ఉన్న విషయాలపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లాలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు సమిష్టి కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో డి ఈ ఓ సుధాకర్, బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రసూన, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ గృహాల కు పొజిషన్ సర్టిఫికెట్లుఇవ్వాలి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 28 :**



నంద్యాల జిల్లా నందికొట్కూరు ప్రధానమంత్రి ఎన్టీఆర్ గృహాలు మంజూరైన వారికి పొజిషన్ సర్టిఫికెట్లు తక్షణమే మంజూరు చేయాలని సిపిఐ.(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు. డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక వినోద్ మిత్రా కార్యలయాములో. ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి లింగాల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు అనంతరం.పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. నందికొట్కూరు పట్టణంలో గత రెండు మాసాలకు క్రిందట.400. మందికి. సొంత ఇంటి స్థలం ఉన్నవారికి. ఇల్లుమంజూరయ్యాయని అయితే బిల్లులు మంజూరు కావాలంటే తాసిల్దార్ ద్వారా పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని. హౌసింగ్అధికారులుతెలియజేయడం జరిగిందన్నారు అయితే ఇంతవరకు తాసిల్దార్ పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయకపోవడంతో లబ్దిదారులు.మంజూరైన ఇల్లు వెనక్కి పోతాయని ఆందోళన చెందుతున్నారు అన్నారు అందువలన తక్షణమే తాసిల్దారు పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ లిబరేషన్ పార్టీ తాలుక జిల్లా నాయకులు. కాటేపోగు . సామన్నటీ. నరసింహులు.వి. ఏసన్న. ఎం.నారాయణ.. దామరాకుల. ఆనంద్ మహిళా సంఘం నాయకురాలు. ఎ స్. బేబీ ఎ స్. ముత్తు జాబి. వి. నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువగలం పాదయాత్ర మూడేళ్ల సందర్భంగా

**జిల్లా కోర్టు ఆవరణ ముందు కేక్ కట్ చేసి సంబరాలు**

**ఏపిఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ నాగముని**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జనవరి 28 :**





రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు యువగలం పాదయాత్రకు మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణ ముందు టిడిపి న్యాయవాదులు లీగల్ సెల్ సంబరాలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ బాబు కోర్టు వద్దనుండి ఈ కార్యక్రమం ప్రారంభించారని రాష్ట్ర డైరెక్టర్ నాగముని చెప్పారు. కర్నూలు జిల్లా లీగల్ సెల్ టిడిపి లీడర్ న్యాయవాదులుఆధ్వర్యంలో స్టేట్ సెక్రెటరీ లీగల్ సెల్, ఏపిఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్ నాగముని ఈ కార్యక్రమం నిర్వహించారు. కోర్టు న్యాయవాదులు అందరు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కర్నూల్ టౌన్ జాయింట్ సెక్రటరీ మద్దీష్, యనమల శ్రీనివాసు, వి. శేషన్న,ధనా రెడ్డి, బాలాజీ, తేజ, అయ్య స్వామి, అనిత భాయి, కేశారం, ప్రసాదు,వాసు, కృష్ణ,రాజేష్, న్యాయవాదులు పాల్గొని యువగలం యాత్రకు మూడేళ్లు పూర్తి అయిన సందర్భంగా వేడుకలు చెసి ఆనందం వ్యక్తం చేశారు.

# ఉత్తమ పంచాయతీ కార్యదర్శులను సన్మానించిన ఎమ్మెల్యే శ్యాంబాబు

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా తుగ్గలి మండలం తరపున ఉత్తమ పంచాయితీ కార్యదర్శిలుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని పొందిన ముక్కెళ్ల పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు ను,మీటే తాండ పంచాయతీ కార్యదర్శి రాజమణి లను పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు శాలువాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులందరూ ప్రజాసేవలో వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.ప్రజాసేవలో ప్రతిభ కనబరిచిన అధికారులను ప్రభుత్వం ఎప్పుడు ప్రోత్సహిస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుగ్గలి రంగ, ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతీ ప్రసాద్, మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదాన పథకానికి మిర్యాల దాతలు


**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



జనవరి 28వ శ్రీశైలం మహా క్షేత్రంలో శ్రీ జి. దయానంద్, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రం వారు అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ. 1,00,016/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# బంగారు హారం సమర్పణ

**ఉత్తేజిత( శ్రీశైలం ప్రతినిధి)**



జనవరి 28వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో ఈరోజు సాయంత్రం శ్రీ యల్. పార్ధసారథి గౌడ్ , నంద్యాల వారు కుటుంబ సభ్యులతో కలిసి 10 గ్రాములతో తయారు చేయించిన బంగారు హారాన్ని దేవస్థానమునకు సమర్పించారు. అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు ఈ బంగారు హారాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్ నాయుడుకు అఅందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పర్యవేక్షకులు గంజిరవికుమార్ తదితరులు ఉన్నారు.



# నగరవాసులకు అలర్ట్..

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ నగర వాసులకు అలర్ట్. నగర పరిధిలో మీటర్ లేని నల్లా కనెక్షన్లపై హైదరాబాద్ జల మండలి (వాటర్ బోర్డు) కఠిన చర్యలకు సిద్ధమైంది. ఉచిత తాగునీటి పథకం కారణంగా తగ్గిన ఆదాయాన్ని తిరిగి పెంచుకోవడానికి, ఇప్పుడు అన్ని నల్లా కనెక్షన్లకు మీటర్లను తప్పనిసరి చేయాలని బోర్డు నిర్ణయించింది. ఈ సంస్కరణల ద్వారా నీటి వినియోగాన్ని పారదర్శకంగా పర్యవేక్షించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకం కింద అర్హత ఉన్న ప్రతి కనెక్షన్‌కు నెలకు 20,000 లీటర్ల నీటిని ఉచితంగా అందిస్తున్నారు. నగరంలో ఉన్న మొత్తం 9.73 లక్షల నల్లా కనెక్షన్లలో కేవలం 4.70 లక్షల కనెక్షన్లు (44%) మాత్రమే ఈ పథకంలో చేరాయి. మీటర్లు ఉన్న వినియోగదారులు 20 వేల లీటర్ల వరకు జీరో బిల్లు చెల్లిస్తుండగా.. అంతకు మించి వినియోగిస్తే అదనపు నీటికి బిల్లు చెల్లిస్తున్నారు.

అయితే, గ్రేటర్ హైదరాబాద్‌లో 5 లక్షల కనెక్షన్లకుపైగా మీటర్లు లేవు. ఈ కనెక్షన్లలో నీటి వినియోగంపై సరైన లెక్కలు లేకపోవడంతో జల మండలికి భారీగా ఆదాయం నష్టం జరుగుతోంది. మురికివాడల్లోని పేద కుటుంబాలకు మీటర్లు లేకపోయినా ఉచిత పథకాన్ని వర్తింపజేస్తున్నప్పటికీ, ఇతర ప్రాంతాల్లోని భవనాల్లోనివారు మీటర్లు లేకుండానే ఇష్టానుసారం నీటిని వాడుకుంటున్నారు. వీరు నల్లా పైపు సైజు ఆధారంగానే బిల్లులు చెల్లిస్తుండడంతో, వాస్తవ వినియోగానికి, బిల్లులకు మధ్య పొంతన ఉండడం లేదు. దీని వల్ల బోర్డుకు రావాల్సిన ఆదాయం రావడం లేదు.

ఉచిత తాగునీటి పథకం ప్రారంభం తర్వాత జల మండలికి నెలకు దాదాపు రూ. 30 కోట్ల ఆదాయం తగ్గింది. ప్రభుత్వం ఈ పథకానికి ప్రతీ ఏటా రూ. 300 కోట్లు కేటాయిస్తున్నప్పటికీ నిధులు మాత్రం రూ. 200 కోట్లకు మించి విడుదల చేయడం లేదు. ఈ నేపథ్యంలో జల మండలి తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి పలు సంస్కరణలను చేపడుతోంది. ఇందులో భాగంగా, మీటర్లు లేని వినియోగదారులు మీటర్లను ఏర్పాటు చేసుకోవడానికి కొంత గడువు ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది.

ఈ గడువులోగా మీటర్లను ఏర్పాటు చేసుకోని వారికి సాధారణ ఛార్జీలకు అదనంగా జరిమానా విధించేందుకు అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ చర్యల ద్వారా అన్ని కనెక్షన్లకు మీటర్లను తప్పనిసరి చేసి, నీటి వినియోగాన్ని నియంత్రించవచ్చని తద్వారా జల మండలి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చని భావిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల నీటి వృథా కూడా తగ్గే అవకాశం ఉంది.

# రేపటి నుంచి వైన్ షాప్స్ బంద్..



హైదరాబాద్: గణేశ్ ఉత్సవాల ముగింపు సందర్భంగా హైదరాబాద్‌లో వైన్ షాపులు రెండు రోజులు మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 6వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 7వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే.. స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్ లకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు, భక్తులు ఇబ్బందులు లేకుండా నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనేందుకు దోహదపడనున్నాయి.

**జిల్లా స్థాయిలో నిబంధనలు..**

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోనూ ఇదే తరహా ఆంక్షలు అమలవుతున్నాయి. ఆదిలాబాద్‌లో ఈ నెల 4వ తేదీ నుంచి.. అంటే రేపు ఉదయం 6 గంటల నుంచి.. 6వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ప్రాంతాలవారీగా వైన్ షాపులు బంద్ చేయాలని స్థానిక అధికారులు ఆదేశించారు. పెద్దపల్లితో సహా పలు జిల్లాల్లో ఈనెల 5న మద్యం దుకాణాలు మూసివేయాలని కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాలు నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. సురక్షితమైన వాతావరణాన్ని కల్పించేందుకు తీసుకున్నారు. గణేష్ నిమజ్జనం సమయంలో తాగి వాహనాలు నడిపి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో.. ఈ చర్యలు రవాణా భద్రతకు కూడా తోడ్పడనున్నాయి.

ఈ నెల 6, 7 తేదీలలో హైదరాబాద్ నగరంలో భారీగా వినాయక నిమజ్జనం జరగనుంది. ముఖ్యంగా ఖైరతాబాద్ బడా గణేష్ నిమజ్జనం సెప్టెంబర్ 6వ తేదీన జరగనుంది. ట్యాంక్ బండ్‌పై ఈ రెండు రోజులు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీనికి అనుగుణంగా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణలను అమలు చేయనున్నారు. నిమజ్జనం కార్యక్రమం సులభంగా.. భద్రంగా జరిగేలా పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలు పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నాయి. పెద్ద పెద్ద గణపతి విగ్రహాల నిమజ్జనం సమయంలో ప్రత్యేక క్రేన్‌లు, ఇతర రక్షణ చర్యలు చేపట్టనున్నారు. ఈ నిబంధనలు భక్తులు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. ఇదిలా ఉండగా.. సెప్టెంబర్ 6న నిర్వహించే ఈ శోభాయాత్రకు కేంద్ర హోం మంత్రి అబిత్ షా రానున్నారు. బడా గణేష్ నిర్వాహకులు భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు హోం మంత్రి అమిత్ షా పాల్గొనబోతున్నారు.

# తెలంగాణలో రైతులకు తీపి కబురు..



తెలంగాణ: పంట సాగు చేసే రైతులకు యూరియా ఎరువుల కొరత పెద్ద సమస్యగా మారింది. పంటల పెరుగుదల, దిగుబడుల పెరుగుదలకు అవసరమైన ప్రధాన ఎరువుగా యూరియా ఉపయోగిస్తారు. అయితే సరఫరాలో అంతరాయం కలిగిన ప్రతిసారీ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వరుస వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన సందర్భంలో రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. పంటలు రక్షించుకోవాలంటే సమయానికి యూరియా అందుబాటులో ఉండాలి.

కానీ గిడ్డంగుల్లో సరఫరా తక్కువగా ఉండటంతో ఈ సారి రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇలా.. యూరియా అందుబాటులో లేక పంటల సాగులో సమస్యలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం సకాలంలో సహాయం అందించేందుకు ముందుకొచ్చింది. ఇప్పటికే రాష్ట్రానికి 9 వేల టన్నుల యూరియా చేరగా.. రాత్రి 5 వేల టన్నుల సరఫరా జరగనుంది. అదేవిధంగా వచ్చే వారం రోజుల్లో మొత్తం 27,470 టన్నుల యూరియా రాబోతుందని వ్యవసాయశాఖ అధికారులు వెల్లడించారు.



వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సరఫరా ప్రక్రియను పర్యవేక్షిస్తూ.. ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించాలని జిల్లా స్థాయి అధికారులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా వరదల కారణంగా నష్టపోయిన రైతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. వరదల వల్ల పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో 5 రోజుల్లోగా పూర్తి స్థాయి సర్వే చేసి.. నష్టపోయిన రైతులకు సహాయ చర్యలు చేపట్టేలా సంబంధిత శాఖలను ఆదేశించారు. నష్టపోయిన రైతులకు ఎకరాలకు రూ.10 వేల చొప్పున ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పలు జిల్లాల్లో పంటలు ముంపుకు గురై రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అటువంటి పరిస్థితుల్లో యూరియా సరఫరా పెరగడం రైతులకు ఊరట కలిగించే అంశంగా చెప్పుకోవచ్చు. సరఫరా అయిన యూరియాను ప్రభుత్వ గిడ్డంగుల ద్వారా సకాలంలో అందుబాటులోకి తేవాలని.. ఎక్కడా నిల్వలు లేకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

యూరియా సరఫరా సక్రమంగా జరిగితే రాబోయే సాగులో పెద్ద సమస్యలు రాకుండా ఉంటాయి. రైతులు పంటల పెరుగుదలకు అవసరమైన ఎరువులను పొందగలిగితే.. దిగుబడులు కూడా పెరిగే అవకాశం ఉంది. రైతుల సమస్యలను ప్రభుత్వం సమయానికి గుర్తించి చర్యలు తీసుకోవడం పట్ల రైతు సంఘాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఎలాంటి ఆలస్యం లేకుండా రైతులకు ఎరువులను సరఫరా చేయాలని కోరుతున్నారు.

# కొత్తగా మరో మెడికల్ కాలేజీ..



తెలంగాణ: కొత్తగా మరో మెడికల్ కాలేజీ అందుబాటులోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ మండల కేంద్రంలో కొత్త మెడికల్ కాలేజీ మంజూరైంది. నేషనల్ మెడికల్ కమిషన్ ఈ కాలేజీకి 50 ఎంబీబీఎస్ సీట్లతో అనుమతిస్తూ ఇవాళ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ ఏడాది నుంచే కొడంగల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హర్షం వ్యక్తం చేస్తూ.. ఆరోగ్య శాఖ కార్యదర్శిని, మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులను అభినందించారు.

కొడంగల్ మెడికల్ కాలేజీతో కలిపి తెలంగాణలో ప్రభుత్వ వైద్య కళాశాలల సంఖ్య 34కు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం మెడికల్ కళాశాల్లో సీట్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటే... ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో ప్రస్తుతం 8,340 కంటే ఎక్కువ ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటులో ఉన్న సీట్లు 4,100 కంటే ఎక్కువగా ఉన్నాయి. ఇక వైద్య విద్యలో స్థానికతపై సుప్రీంకోర్టు జీవో 33ని సమర్థించింది. దీంతో ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల కౌన్సెలింగ్‌కు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. ఈ తీర్పు తర్వాత వైద్య విద్యా మండలి ఒకట్రెండు రోజుల్లోనే మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించనుంది.

ఈ నిర్ణయంతో ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కౌన్సెలింగ్‌కు ఎదురైన అడ్డంకులు తొలగిపోయాయి. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. స్థానిక కోటా 85 శాతం కింద ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఇంటర్ వరకు వరుసగా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదివి ఉండాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిబంధన సరైనదేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. శాశ్వత నివాసం ఉన్నవారు వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదవాల్సిన అవసరం లేదని గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. ఉద్యోగరీత్యా ఇతర రాష్ట్రాలకు బదిలీ అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థల అధికారులు, అఖిల భారత సర్వీసు అధికారులు, కేంద్ర సాయుధ బలగాల ఉద్యోగుల పిల్లలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు కొత్త జీవో జారీ చేయాలని ప్రభుత్వానికి సూచించింది. గతంలో కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రవేశాలు పొందిన విద్యార్థుల అర్హతకు సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. వారి ప్రవేశాలను మార్చవద్దని ఆదేశించింది.

సుప్రీంకోర్టు తీర్పుతో వైద్య విద్య కోర్సుల కౌన్సెలింగ్ ప్రక్రియకు లైన్ క్లియర్ అయ్యింది. కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం త్వరలో కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా మినహాయింపు పొందిన ఉద్యోగుల పిల్లల కోసం జీవో 33కు సవరణలు చేస్తూ కొత్త జీవో తీసుకురానుంది. ఈ నెల 10 నాటికి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది.

# ప్రియుడి మోజులో భర్తను, కూతురిని కడతేర్చిన మహిళ..

జయశంకర్ భూపాలపల్లి: జిల్లాలో ఒక భయంకరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం కోసం ఒక మహిళ కన్న కూతురి, కట్టుకున్న భర్తను దారుణంగా హత్య చేసింది. అంతేకాదు తన నేరాన్ని కప్పిపుచ్చు కోవడానికి నరబలి డ్రామా ఆడి పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. అనంతరం అనుమానాస్పద ప్రవర్తనతో పోలీసులకు చిక్కింది.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వడితల గ్రామంలో దారుణం వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం కోసం ఒక మహిళ తన భర్తను, 22 ఏళ్ల కూతురిని దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆమె తన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి సినీ ఫక్కీలో నరబలి డ్రామా కూడా ఆడినట్లు పోలీసులు తెలిపారు.

వడితల గ్రామానికి చెందిన కవిత భర్త పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఇదే సమయంలో కవిత అదే గ్రామానికి చెందిన ఒక యువకుడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఈ విషయం తన భర్తకు తెలిసిపోతుందని భయపడిన కవిత.. ప్రియుడితో కలిసి జూన్ 25న భర్తను చంపింది. అనంతరం గుండెపోటుతో అతడు చనిపోయినట్లు నమ్మించి అంత్యక్రియలు కూడా పూర్తి చేసింది. కొంతకాలం తర్వాత తన వివాహేతర సంబంధం గురించి కూతురు వర్షిణి (22)కి కూడా తెలుస్తుందని అనుమానించిన కవిత.. ఆమెను కూడా అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది. ప్రియుడి తో కలిసి వర్షిణిని చంపి ఆమె మృతదేహాన్ని భూపాలపల్లి-కాటారం హైవే పక్కన అడవిలో పడేసింది.

**నరబలిగా చిత్రీకరించే ప్రయత్నం**

పోలీసులను తప్పుదోవ పట్టించడానికి కవిత ఒక పథకం వేసింది. కూతురి మృతదేహాన్ని పడేసిన చోట చుట్టూ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లి, మృతదేహం పక్కన వర్షిణి ఆధార్ కార్డు పెట్టింది. ఇది క్షుద్రపూజలు చేసి నరబలి ఇచ్చినట్లుగా కనిపించేలా చేసింది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులకు కవిత తీరుపై అనుమానం కలిగింది. ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా.. దారుణమైన నిజాలు బయటపడ్డాయి.

విచారణలో కవిత రెండు నెలల క్రితం ప్రియుడితో కలిసి భర్తను, ఇప్పుడు కూతురిని హత్య చేసినట్లు ఒప్పుకుంది. అంతేకాకుండా ఆమె మరో హత్యకు కూడా ప్లాన్ చేస్తున్నట్లు తేలింది. ఈ హత్యల వెనుక కవితకు ప్రియుడిపై మోజు, ఆస్తిపై ఉన్న ఆశ కూడా ఒక కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కవితను, ఆమె ప్రియుడిని అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి పంపారు. ఈ దారుణ ఘటన స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# హరీష్‌పై సంచలన ఆరోపణలు..



తెలంగాణ: బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్సీ కవిత తొలిసారిగా స్పందించారు. జాగృతి ఆఫీసులో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె.. తనపై కుట్రలు జరుగుతున్నాయన్నారు. హరీష్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి కుట్రలకు తెరలేపారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. హరీష్, రేవంత్ రెడ్డి ఇద్దరూ కలిసి ఒకే విమానంలో ప్రయాణం చేశారని ఆరోజే తనపై కుట్రకు తెరలేపారన్నారు. ' నాపై అక్రమ కేసులు పెట్టి తీహార్ జైలు నుంచి వచ్చిన తర్వాత ప్రజాక్షేత్రంలో పని చేశా. హాస్టల్స్, గురుకులాల్లో జరిగుతున్న అక్రమాలపై మాట్లాడా. బీసీల కోసం, మహిళలకు రూ.2500 ఇవ్వాలని ఉద్యమం చేశా. తెలంగాణ తల్లి స్వరూపం మారిస్తే నిరసన తెలిపా. తెలంగాణ ప్రాజెక్టులపై రౌండ్ టేబుల్ పెట్టా. భద్రాచలం గ్రామాలపై పోరాడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చా. సీఎం సొంత జిల్లాల్లోనూ కార్యక్రమాలు చేపట్టా. గులాబీ కండువా కప్పుకొని.. బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడి 47 నియోజకవర్గాల్లో పర్యటించా. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యకలపాలు ఎలా అవుతాయి. పార్టీ పెద్దలు వీటిపై పునరాలించుకోవాలి. బీసీల కోసం మాట్లాడితే వ్యతిరేకత ఎలా అవుతుంది.

నాపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కత్తి కట్టుకొని కొందరు నాపై దుష్ప్రచారం. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడితే అందులో తప్పేముంది. నా తండ్రి చిటికిన వేలు పట్టుకొని ఉద్యమాలు చేశా. ఆయన నుంచే సామాజిక తెలంగాణ స్ఫూర్తిని పొందా. నేను నిన్న చెప్పిన ఇద్దరు పని కట్టుకొని నాపై దుష్ప్రచారం చేశారు. హరీష్, సంతోష్ ఇంట్లో బంగారం ఉంటే బంగారు తెలంగాణ అయిపోతదా. దానికి ఇష్టం వచ్చినట్లు స్టోరీలు ఇస్తే సరిపోతుందా..? రామన్నను గడ్డం పట్టుకొని అడుగుతున్నా.. నాపై కుట్రలు జరుగుతుంటే కనీసం ఫోన్ చేసి అడగరా..? 103 రోజులవుతుంది. ఒక్క మాట మాట్లాడిరా..? ఏం జరిగినా నేను కేసీఆర్ గారికి, రామన్నకు హానీ జరనివ్వను.

నాపై జరిగిన కుట్రలు రామన్నపై కూడా జరిగే ఛాన్స్ ఉంది. రేపు ఇదే ప్రమాదం రామన్నకు కూడా పొంచి ఉంది. హరీష్ రావు బీజేపీతో కూడా టచ్‌లో ఉన్నారు. డబ్బు సంపాదించాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం నన్ను పార్టీ నుంచి బయటకు పంపారు. రేవంత్, హరీష్ కుమ్మక్కై నాపై కుట్రలు చేశారు. తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు సైట్ మార్చినప్పుడు మంత్రి హరీష్‌రావే కదా?. ఎస్సీ, ఎస్టీ, బీసీ హస్టళ్లకు హరీష్ డెయిరీ నుంచి పాల పంపిణీ జరిగింది. అందులో అవినీతి జరిగితే రేవంత్ సర్కార్ స్పందించలేదు. ఆతర్వాత హరీష్ ట్రబుట్ షూటర్ కాదు.. బబుల్ షూటర్. ట్రబుట్ క్రియెట్ చేసి దీన్ని సాల్వ్ చేసినట్టు చెప్పుకుంటారు. మీడియా మేనేజ్‌మెంట్‌లో హరీష్ సూపర్. తెలంగాణ ఉద్యమం మొదటి నుంచి డే-1 నుంచి హరీష్ రావు లేరు. ఎమ్మెల్యే పదవికి, డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేస్తుంటే హరీష్‌రావు వద్దన్నారు. నిజామాబాద్‌లో నా ఓటమిలో కూడా కుట్రలు చేశారు. కామారెడ్డిలో కేసీఆర్‌ను కూడా ఓడించే ప్రయత్నం చేశారు. ఇందులో సంతోష్ రావు హస్తం కూడా ఉంది. ' అని కవిత సంచలన ఆరోపణలు చేశారు.

స్పీకర్ ఫార్మాట్‌లో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దాంతో పాటుగా బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు కవిత వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ధరకే సిమెంటు, స్టీలు

తెలంగాణ: తమ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సహకరించాలని సిమెంట్, స్టీలు పరిశ్రమలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఈ పథకాన్ని విజయవంతం చేయడంలో పరిశ్రమల పాత్ర కీలకమని ఆయన వెల్లడించారు. మంగళవారం సెక్రటేరియట్‌లో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి సిమెంట్, స్టీలు పరిశ్రమల యజమానులు, ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ పథకానికి అవసరమైన నిర్మాణ సామగ్రిని తక్కువ ధరలకు, నాణ్యతలో రాజీ పడకుండా అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేదలందరికీ గృహ వసతి కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం రూ. 22, 500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాల ని లక్ష్యంగా పెట్టుకుందని ఈ భారీ ప్రాజెక్టు ఇప్పటికే ప్రారంభమైందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పథకం ద్వారా ఇళ్లు లేని పేదలకు సొంత ఇల్లు సమకూరుతుందని.. ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని చెప్పారు. మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశ్రమలు తమ వంతు సహకారం అందించాలని డిప్యూటీ సీఎం భట్టి కోరారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం దేశంలోని అన్ని ప్రధాన సిమెంట్, స్టీలు కంపెనీల నుంచి నిర్మాణ సామగ్రిని సమీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన సామగ్రి ధరలను పరిశీలించడానికి ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వ గృహ నిర్మాణ పథకాలకు సిమెంట్ కంపెనీలు అందిస్తున్న ధరలపై మంత్రులు సమీక్షించారు. 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి సుమారు 50 లక్షల టన్నుల సిమెంట్, 2.75 లక్షల టన్నుల స్టీలు అవసరం అవుతుందని అంచనా వేశారు. ఈ భారీ పరిమాణంలో సామగ్రి అవసరం కావడంతో, పరిశ్రమల సహకారం అనివార్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి ఒక చారిత్రక ప్రాజెక్టులో భాగమయ్యే అవకాశం లభించడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని సిమెంట్, స్టీలు కంపె నీల ప్రతినిధులు తెలిపారు. త్వరలో పరిశ్ర మల శాఖ ఆధ్వర్యంలో మరో సమావేశం నిర్వహించి, ధరలపై తుది నిర్ణయం తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ భాగస్వామ్యం విజయవంత మైతే ఇందిరమ్మ ఇళ్ల పథకం సకాలంలో, నాణ్యతతో పూర్తయ్యే అవకాశం ఉంది.

# ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..



తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రేవంత్ సర్కార్ తీపి కబురు అందించింది. ఆరోగ్య కార్డుల సమస్యకు సానుకూలంగా స్పందించింది. ఉద్యోగుల ఆరోగ్య కార్డులు , ఇతర పెండింగ్ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఉద్యోగ సంఘాలతో సమావేశమై చర్చలు జరిపింది. ఉద్యోగులు చాలా కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత ఆరోగ్య చికిత్స (క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్) కోసం ఆరోగ్య కార్డులను మంజూరు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో మంత్రులు శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, ఇతర అధికారులతో కలిసి టీజీఈజాక్ ప్రతినిధులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాస రావు నేతృత్వంలో సుమారు 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వం తరఫున ఒక అనధికారిక నోట్‌ను కూడా విడుదల చేశారు. ఉద్యోగులకు నగదు రహిత చికిత్స అందించేందు కు ఆరోగ్య కార్డుల మంజూరుకు ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనికి సంబంధించి విధివిధానాలను రూపొందించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలోని అధికారుల కమిటీ ఈ నెల 8న సమావేశమై త్వరలో ఉత్తర్వులు జారీ చేయనుంది. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం నెలకు రూ.700 కోట్ల నుంచి రూ.750 కోట్లు విడుదల చేయడానికి ప్రభుత్వం అంగీకరిం చింది. ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే అంతకంటే ఎక్కువ నిధులు కేటాయించి బిల్లులను క్లియర్ చేస్తామని హామీ ఇచ్చింది. విజిలెన్స్, ఏసీబీ కేసుల కారణంగా రెండేళ్లకు పైగా సస్పెన్షన్‌లో ఉన్న ఉద్యోగులకు పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ..



**గుంటూరు:** దేశాన్ని ప్రధానంగా పట్టిపీడిస్తున్న సమస్యల్లో ఒకటి నిరుద్యోగం.. అఖండ భారతావనిలో ఏటా లక్షల మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని కాలేజీల నుంచి బయటకు వస్తున్నారు. వీరిలో కొంతమంది ప్రైవేట్ ఉద్యోగాల వైపు వెళ్తుంటే.. మరికొంతమంది యువత ప్రభుత్వ ఉద్యోగాల సాధనే ధ్యేయంగా ఏళ్లకు ఏళ్లు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. సన్నద్ధత ఫలించి, అదృష్టం వరించేది కొంతమందికి

## నిరుద్యోగ యువతకు బంపరాఫర్..

అయితే.. మరికొంతమంది నిరుద్యోగులుగా మారుతున్న పరిస్థితి. ఇక పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవ్వటం కూడా ఖర్చుతో కూడిన ప్రక్రియే. పరీక్షకు దరఖాస్తు చేయడం మొదలుకొని, పరీక్షల సన్నద్ధతకు కావాల్సిన ట్రైనింగ్, మెటీరియల్ ఇదంతా ఖర్చుతో కూడిన వ్యవహారం. అయితే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాల కోసం ఉచితంగా శిక్షణ అందించనున్నారు. అలాగే కావాల్సిన మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వనున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్.. నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను అందించేందుకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. గుంటూరు లక్ష్మీపురం ఎన్ఆర్ఐ కాలేజీ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ఈ ప్రత్యేక శిక్షణ కేంద్రం వివరాలను ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం ఏటా 2.5 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తోందన్నారు ఎమ్మెల్సీ ఆలపాటి రాజా.

అయితే సరైన ట్రైనింగ్ లేకపోవడంతో యువత వాటిని వినియోగించుకోలేకపోతున్నారని అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ఏపీ యువతకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే పరీక్షల సరళి, సిలబస్ మీద అవగాహన కల్పించేందుకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. మరోవైపు మన యువత పోలీస్ ఉద్యోగాల మీదే ఎక్కువగా దృష్టిపెడుతున్నారని మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు అన్నారు. అయితే వీటితో పాటుగా డిఫెన్స్, బ్యాంకింగ్ రంగాలు, రెవెన్యూ, సాంకేతిక రంగాల్లో అనేక ఉద్యోగాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. వాటిపైనా దృష్టి పెట్టాలని సూచించారు. మరోవైపు గుంటూరులో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఇంటర్మీడియట్, డిగ్రీ చదివిన వారికి వేర్వేరుగా ట్రైనింగ్ ఇవ్వనున్నారు. అర్హత పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుంది. ఎంపిక చేసిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తారు. అయితే ఉమ్మడి గుంటూరు జిల్లావాసులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల సరళిపై అవగాహన కల్పిస్తారు. ఏయే సబ్జెక్టులు ఉంటాయనే వివరాలతో పాటుగా, ప్రాక్టీస్ టెస్టులు, మోడల్ పేపర్లు వంటివి అందిస్తూ ట్రైనింగ్ ఇస్తారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. త్వరలోనే విజయవాడలోనూ ఈ తరహా ప్రత్యేక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

# రేషన్ కార్డుదారులకు బ్యాడ్ న్యూస్..



**ఏపీ:** పేద ప్రజలకు నిత్యావసర వస్తువులను చౌక ధరలకు అందించేందుకు ప్రభుత్వాలు రేషన్ దుకాణాలను ఏర్పాటు చేశాయి. రేషన్ షాపుల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ప్రతి నెలా నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తుంటారు. బియ్యం, పంచదార, గోధుమపిండి, రాగులు, వంట నూనె వంటి వస్తువులను ప్రభుత్వం సరఫరా చేస్తూ ఉంటుంది. ఏపీ ప్రభుత్వం కూడా రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తోంది. వైసీపీ హయాంలో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరఫరా చేయగా.. ఇప్పుడు డీలర్ల ద్వారా దుకాణాల వద్ద సరుకులు పంపిణీ చేస్తున్నారు. అయితే గత కొన్నిరోజులుగా ఏపీలోని రేషన్ కార్డుదారులు కందిపప్పు కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. ఈసారైనా అందుతోందా అంటే లేదనే చెప్పాలి.. ఆంధ్రప్రదేశ్‌లోని రేషన్ దుకాణాల్లో సెప్టెంబర్ నెలలో కూడా కందిపప్పు అందడం లేదు. బియ్యం, పంచదార తప్ప కందిపప్పు అడగవద్దనే పరిస్థితి ఉంది. గత ప్రభుత్వ హయాంలోనే రేషన్ దుకాణాలకు కందిపప్పు సరఫరా ఆగిపోయింది. అయితే ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు నెలల పాటు కందిపప్పును కొద్ది మొత్తంలో సరఫరా చేశారు. ప్రస్తుతం మాత్రం పూర్తిగా కందిపప్పు సరఫరా నిలిచిపోయింది. దీంతో రేషన్ కార్డుదారులు ఎప్పుడు కందిపప్పు సరఫరా చేస్తారా అని ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చింది. ఏపీ పౌరసరఫరాల సంస్థ కార్యాలయం నుంచి జిల్లాలకు కందిపప్పు కేటాయింపులు జరగడం లేదు. దీంతో రేషన్ డీలర్లు బియ్యానికి మాత్రమే డీడీలు కడుతున్నారు. దీంతో రేషన్ దుకాణాల్లో కందిపప్పు లభ్యం కావటం లేదు.

మరోవైపు బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు ధర రకాన్ని అనుసరించి రూ.120 నుంచి రూ.140 వరకూ ఉంది. అయితే పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం కిలో కందిపప్పును రేషన్ షాపుల ద్వారా రూ.67కే గతంలో అందించింది. దీంతో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం కందిపప్పును అందిస్తున్న ధరకు రెట్టింపు డబ్బులు పెడితే కానీ బహిరంగ మార్కెట్లో కందిపప్పు కొనలేకపోతున్నామని రేషన్ కార్డుదారులు వాపోతున్నారు. ప్రభుత్వం ఇకనైనా రేషన్ షాపులకు కందిపప్పును కేటాయించి.. ప్రజలకు రాయితీ మీద అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కేజీన్నర పులస చేప కోసం ఎగబడిన జనాలు..

**ఏపీ:** పులస చేపల సీజన్ నడుస్తోంది.. గోదావరి జిల్లాల్లో పులస చేపలు మత్స్యకారుల వలకు దొరుకుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా మరో పులస చేప దొరికింది.. రికార్డు ధరకు విక్రయించారు. మంగళవారం గౌతమీ గోదావరిలో మత్స్యకారులకు పట్టిన పులస చేపను యానాంలోని రాజీవ్ బీచ్‌లో వేలం నిర్వహించగా.. రూ.29 వేలకు అమ్ముడుపోయింది. 1.515 కిలోల పులసను చొల్లంగి ఎదల్లయ్య అనే మత్స్యకారుడు కొనుగోలు చేశాడు. అలాగే 1.400 కేజీల బరువున్న మరో పులస చేప కూడా రూ.28 వేలకు అమ్ముడుపోయింది. వరద తగ్గాక పులస చేపలు దొరికే అవకాశం ఉంది అంటున్నారు. మరోవైపు యానాంలో మంగళవారం మరో పెద్ద పండుగప్ప చేప చిక్కింది. గౌతమీ గోదావరి నది సముద్రంలో కలిసే చోట మత్స్యకారులకు ఈ చేప దొరికింది. దీని బరువు 20.300 కేజీలు. ఫ్రాన్సుతిప్పకు చెందిన పెమ్మాడి వెంకటేష్ అనే వ్యక్తి దీనిని రూ.16 వేలకు కొన్నారు. ఈ మధ్య కాలంలో ఇంత పెద్ద చేప దొరకడం ఇదే మొదటిసారి అని మత్స్యకారులు చెబుతున్నారు. చేపల్లో పులస ఎంత ముఖ్యమో, ఈ పండుగప్ప



కూడా అంతే ముఖ్యం. ఇందులో ప్రోటీన్ చాలా ఎక్కువ. ఒమేగా -3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బి-12 వంటి పోషకాలు కూడా ఇందులో పుష్కలంగా ఉన్నాయి. ఈ చేపను గోదావరి జిల్లాల్లో ఇగురు కూరగా, వేపుడుగా వండుకుంటారు. ఈ చేపలు నదుల్లోనూ, సముద్రంలోనూ అన్ని కాలాల్లో దొరుకుతాయి.

మాంసాహార ప్రియులకు పులస చేపంటే ఇష్టపడతారు. ఈ పులస చేపలు ఏడాదికి ఒక సీజన్‌లో మాత్రమే దొరుకుతుంది. పుస్తెలను అమ్ముకునైనా పులసల పులుసును తినాలనే సామెత గోదావరి జిల్లాల్లో ఉంది. జులై నుంచి అక్టోబర్ వరకు ఈ చేపలు దొరుకుతాయి. అందుకే పులస చేపల కోసం జనాలు ఎగబడతారు. ఈ పులస చేపల్ని ఇతర రాష్ట్రాల్లో ఉండే బంధువులకు కూడా బహుమతులుగా పంపిస్తారు. వర్షాకాలంలో గోదావరి నీరు బురదగా ఉంటే పులసల సీజన్ మొదలైనట్టే. సముద్రంలో నదులు కలిసే చోటు నుంచి ఈ చేపలు వస్తాయి. సముద్రం నుంచి ఎంత దూరం నదిలోకి వస్తే అంత రుచిగా ఉంటాయని చెబుతున్నారు. పులసలు సముద్రం నుంచి గోదావరి నదిలోకి ఎదురీదుతూ వచ్చి పిల్లలను పెట్టి తిరిగి వెళ్తాయి. అప్పుడు జాలర్ల వలకు దొరుకుతాయి. గతంతో పోలిస్తే పులస చేపలు ఈ సీజన్‌లో పెద్దగా మత్స్యకారుల వలకు చిక్కలేదు.. ఈ పులస చేపల సంఖ్య కూడా తగ్గుతోందని చెబుతున్నారు. అందుకే ఈ ఏడాది పులస చేపలకు డిమాండ్ పెరిగిందని చెబుతున్నారు.

# ఈ రూట్‌లో స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు..

**తిరుమల:** వెళ్లే భక్తులకు రైల్వే అధికారులు తీపికబురు చెప్పింది. దసరా, దీపావళి సందర్భంగా వీకెండ్ స్పెషల్ రైళ్లను అక్టోబరు నుంచి నవంబరు వరకు పొడిగించారు. తిరుపతి నుంచి సాయినగర్ షిర్డీతో పాటుగా నరసాపురం నుంచి తిరువణ్ణామలై మధ్య ఈ రైళ్లు నడుస్తున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లు అక్టోబరు 5 నుంచి నవంబరు 24 వరకు కొనసాగుతాయని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నుంచి షిర్డీకి స్పెషల్ రైలు (07637), షిర్డీ నుంచి తిరుపతికి స్పెషల్ రైలు(07638) నవంబరు 24 వరకు రాకపోకలు సాగిస్తాయి. ఈ తిరుపతి షిర్డీ ప్రత్యేక రైలు ఏపీలోని తిరుపతిలో ప్రారంభమై రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడిలో ఆగుతుంది. తెలంగాణ విషయానికి వస్తే.. మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్ రైల్వే స్టేషన్‌లో ఆగుతుంది. నరసాపురం- తిరువణ్ణామలై (07219-07220) రైలును పొడిగించారు. వీటితో పాటుగా.. హైదరాబాదు- కొల్లాం (07193-07194), హైదరాబాదు-కన్యాకుమారి (07230-07229), కాచిగూడ-మధురై (07191-07192) స్పెషల్ రైళ్లు రేణిగుంట, తిరుపతి మీదుగా నడుస్తాయి.

మరికొన్ని ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణమధ్య రైల్వే నడుపుతోంది. ఈ నెల 14 నుంచి నవంబరు 31 వరకు



విశాఖపట్నం-ఎస్ఎంవిటి బెంగళూరు (08581 ) ప్రతి ఆదివారం నడుస్తుంది. ఈ నెల 15 నుంచి డిసెంబర్ 1వరకు 08582 ఎస్ఎంవీటీ బెంగళూరు-విశాఖపట్నం (ప్రతి సోమవారం) నడుస్తుంది. అక్టోబరు 1 నుంచి నవంబరు 26 వరకు 08547 విశాఖపట్టణం-తిరుపతి (ప్రతి బుధవారం) నడుస్తుంది. అక్టోబరు 2 నుంచి నవంబరు 27 వరకు 08548 తిరుపతి-విశాఖపట్టణం (ప్రతిగురువారం) అందుబాటులో ఉంటుంది. అక్టోబర్ 3 నుంచి నవంబరు 28 వరకు 08579 విశాఖపట్టణం- చర్లపల్లి (ప్రతి శుక్రవారం) నడుస్తుంది. అక్టోబరు 4నుంచి నవంబరు 29వరకు 08580 చర్లపల్లి-విశాఖ పట్టణం (ప్రతి శనివారం) నడవనున్నాయి. అక్టోబర్ 1,8,22, నవంబర్ 5,19,26 తేదీల్లో 07219 నర్సాపూర్-తిరువన్నామలై (ప్రతి బుధవారం) నడుస్తుంది. అక్టోబర్ 2, 9, 23 నవంబర్ 6, 20, 27 తేదీల్లో 07220 తిరు వన్నామలై-నర్సపూర్ (ప్రతిగురువారం) నడుస్తుంది. వీటితో పాటుగా మరికొన్ని రైళ్లు నడవనున్నాయి.

ఈ నెల 5వ తేదీ నుంచి నవంబరు 28 వరకు రైల్ నెంబర్ 07027 చర్లపలి-బ్రహ్మపూర్ (ప్రతి శుక్రవారం) నడపనున్నాయి. 6- నవంబరు 29 వరకు 07028 బ్రహ్మపూర్- చర్లపల్లి (ప్రతి శనివారం) వరకు అందుబాటులో ఉంటాయి. సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 13 వరకు 07225 చర్లపల్లి-షాలిమార్ (కోల్‌కతా) ప్రతి సోమవారం నడుస్తాయి. సెప్టెంబర్ 2 నుంచి అక్టోబరు 14 వరకు 07226 షాలిమార్-చర్లపల్లి (ప్రతి మంగళ వారం) అందుబాటులో ఉంటుంది. ఈనెల 13 నుంచి నవంబర్ 29 వరకు 02811 భువనేశ్వర్-యశ్వంత్‌పూర్(ప్రతి శనివారం) రైళ్లు నడుస్తాయి. సెప్టెంబర్ 15 నుంచి డిసెంబరు 1 వరకు 02812 యశ్వంత్ పూర్-భువనేశ్వర్ (ప్రతి సోమవారం) నడుస్తుంది.

# శ్రీవారికి కానుకగా ఖరీదైన బస్సు..

**తిరుమల:** శ్రీవారికి ప్రతి రోజూ భక్తులు కానుకలు, విరాళాలు సమర్పిస్తుంటారు. డబ్బులు, బంగారం, వెండి, విలువైన వస్తువుల రూపంలో ఈ కానులు అందజేస్తుంటారు. కొందరు భక్తులు టీటీడీ ఆధ్వ ర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు అందిస్తారు. అయితే తాజాగా మరో భక్తుడు టీటీడీకి ఎలక్ట్రిక్ బస్సును విరాళంగా ఇచ్చారు. 'టీటీడీకి బుధవారం ఉదయం విద్యుత్ బస్సు విరాళంగా అందింది. చెన్నైకి చెందిన స్విచ్ మొబిలిటీ ఆటోమోటివ్ లిమిటెడ్ సిఈవో శ్రీ గణేష్ మణి, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ శ్రీ వెంకటరమణ్ రూ.1.33 కోట్ల విలువైన విద్యుత్ బస్సును అందజేశారు. ఈ మేరకు శ్రీవారి ఆలయం ఎదుట వాహనం తాళాలను అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ పేష్కార్ రామకృష్ణ, తిరుమల డీఐ వెంకటాద్రి నాయుడు పాల్గొన్నారు' అని టీటీడీ తెలిపింది. ఈ బస్సును టీటీడీ భక్తుల కోసం ధర్మ రథాల కింద ఉచితంగానే అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉంది.

రెండు రోజుల క్రితం మరో భక్తుడు టీటీడీకి కానుకను అందించారు. 'తిరుపతికి చెందిన టాటా మోటార్స్ వరలక్ష్మీ ఆటో మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీకి రూ.5.06 లక్షలు విలువైన టాటా ఏస్ ప్రో వాహనాన్ని విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ఎదురుగా వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పేష్కార్ శ్రీ రామ కృష్ణ కు తాళాలను అందజేశారు' అని టీటీడీ ఒక ప్రకటనలో తెలియజేసింది. 'తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయంలో బుధవారం శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్టను నిర్వహించారు. ఉదయం యాగశాలలో అకల్మష ప్రాయశ్చిత్తం, పంచగవ్య ప్రాసన చేపట్టారు. అనంతరం కల్యాణ మండపం నందు స్నపన తిరుమంజనం, శాత్తుమొర, ఆస్థానం చేపట్టారు. సాయంత్రం ఉత్సవ మూర్తులకు తిరువీధి ఉత్సవం చేపట్టారు. రాత్రి యాగశాలలో పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం మూలవర్లకు, ఉత్సవర్లకు ఉప సన్నిధిలో పవిత్ర సమర్పణ చేపడుతారు. అనంతరం విమాన ప్రాకరం, ధ్వజస్తంభం, మాడవీధులలోని శ్రీ మఠం ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు తిరువీధి ఉత్సవం చేపడుతారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ పెద్ద జీయర్, శ్రీ శ్రీ చిన్న జీయర్లు, టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ లు, ఆలయ ఇన్స్పెక్టర్లు , అర్చకుల, భక్తులు పాల్గొన్నారు' అని తెలిపారు.

# పంటి నొప్పితో ఆస్పత్రికి వెళ్లిన మహిళ.. నాలుగు రోజుల్లో ప్రాణమే పోయింది..

**కాకినాడ:** పంటి నొప్పితో ఆస్పత్రికి వెళ్లిన మహిళ ప్రాణాలు కోల్పోయిన ఘటన కలకలం రేపింది. కాకినాడ జిల్లాలో ఈ ఘటన జరగ్గా.. డెంటిస్ట్ నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన రమణయ్యపేట శివారు గైగోలుపాడులో జరిగింది. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గైగోలుపాడుకు చెందిన మేడిశెట్టి దుర్గాభవానీ పిప్పి పన్ను నొప్పితో బాధపడుతున్నారు. ఆమె గత నెల 30న రాత్రి సర్పవరం జంక్షన్‌లో ఉన్న ఓ ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ పరిశీలించిన మహిళా డాక్టర్ ఆరు పళ్లకు ఇంజెక్షన్లు ఇచ్చి.. ఒకేసారి వాటిని తొలగించారు. ఆ తరువాత కాటన్ పెట్టి ఇంటికి పంపించారు.



ఇంటికి వెళ్లిన తర్వాత దుర్గాభవానీకి పళ్ల నుంచి రక్తం వస్తోంది. ఆ తర్వాత ఆమెకు వాంతులు కావడంతో వైద్యం చేసిన డాక్టర్‌ను ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఆమె స్పందించలేదని కుటుంభసభ్యులు ఆరోపించారు. దీంతో దుర్గాభవానిని అర్ధరాత్రి సమయంలో స్థానికంగా ఉన్న మరో ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె మూడు రోజులు చికిత్స పొందినా ఆరోగ్య పరిస్థితి మెరుగపడేలదు. మంగళవారం ఆమె పరిస్థితి విషమించగా.. డాక్టర్లు పరీక్షలు చేశారు. ఆమెకు బోన్‌మ్యారో క్యాన్సర్ ఉందని గుర్తించారట. అలాగే మెదడులో రక్తస్రావం కావడంతో ఆమె బ్రెయిన్ డెడ్ అయినట్టు డాక్టర్లు తేల్చారు. సోమవారం రాత్రి తనతో మాట్లాడిన భార్య మంగళవారం ఉదయానికి చనిపోవడం ఏంటని భర్త వెంకటరమణ ప్రశ్నిస్తున్నారు. ఆమెకు క్యాన్సర్ ఉందని తనకు తెలియదంటున్నారు.. ఒక్కరోజులోనే బ్రెయిన్ డెడ్ ఎలా అయ్యిందో చెప్పాలంటున్నారు. తన భార్య మరణానికి కారణమైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ మేరకు ఆస్పత్రి దగ్గర మహిళ కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. దుర్గాభవానికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.. వాళ్ల భవిష్యత్ ఏంటని భర్త ప్రశ్నిస్తున్నారు. అసలు తన భార్య క్యాన్సర్ వచ్చి రెండు రోజుల్లోనే ఎలా చనిపోయారో చెప్పాలన్నారు. దుర్గాభవానికి ఒకటి, రెండు పనులు నొప్పి అని చెప్పారని.. కానీ డాక్టర్ మాత్రం ఆరు పళ్లను తొలగించారని ఆరోపించారు.

# రూమ్ ఆన్‌లైన్‌లో బుక్ చేస్తున్నారా..

**తిరుమల:** కలియుగ దైవం తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తుల్ని మాయమాటలతో మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది టీటీడీ. ఈ మేరకు ఓ భక్తురాలి ఫిర్యాదు చేసిన అంశాన్ని టీటీటీ ప్రకటనలో తెలిపింది. 'గత వారం రోజుల క్రితం భక్తురాలు ఊర్వశి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గూగుల్ ద్వారా వసతి కోసం వెతికే క్రమంలో శ్రీనివాసం రెస్ట్ హౌసెస్ అనే వెబ్ సైట్ లో ఇచ్చిన మొబైల్ నెంబర్ 8062180322 ను సంప్రదించగా, అభిమన్యు అనే వ్యక్తి తాను శ్రీనివాసం కాంప్లెక్స్ లో రిసెప్షన్ కి చెందిన వాడినని తప్పుడు సమాచారంతో పరిచయం చేసుకున్నాడు. సదరు భక్తురాలికి వసతి కల్పిస్తామని నమ్మబలికి కొంత మొత్తాన్ని వసూలు చేశాడు. డబ్బు చెల్లిస్తే వసతి టికెట్ ను పీడీఎఫ్ పంపిస్తామని హామీ ఇచ్చాడు. డబ్బు తీసుకున్న తర్వాత సదరు నిందితుడు తన ఫోన్ కాల్స్ , వాట్సాప్ మేసేజ్ లకు స్పందించకుండా మోసం చేశాడు. దీంతో నకిలీ వెబ్ సైట్ ద్వారా మోసపోయానని గ్రహించిన సదరు భక్తురాలు 1930 క్రైమ్ హెల్ప్ లైన్ కు, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు' అని టీటీడీ తెలిపింది.

'ఇటీవల టీటీడీ సేవల పేరుతో నకిలీ వెబ్ సైట్లు ద్వారా భక్తులను మోసం చేస్తున్న ఘటనలు అధికమయ్యాయి. ఈ నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని టిటిడి సూచించింది. భక్తులను అనుమాన్పద వ్యక్తులు, దళారులు ప్రలోభ పెడితే ముందుగా టిటిడి విజిలెన్స్ విభాగానికి చెందిన సదరు నెంబర్ కు 08772263828 ఫోన్ చేసి అనుమానాలను భక్తులు నివృత్తి చేసుకోవాలని టిటిడి సూచించింది. నకిలీ దర్శన టికెట్లు, వసతి పేరుతో దందా చేస్తే వెంటనే సదరు మోసపూరిత వ్యక్తులు, దళారుల వివరాలను ఫోన్ చేసి టిటిడి విజిలెన్స్ దృష్టికి తీసుకురావాలి' అని టీటీడీ కోరింది.

# ఓ భార్యాభర్త ఎంట్రీతో, మొత్తం తలకిందులు!

ఆమె వయసు 31 సంవత్సరాలు.. పెళ్లైంది కానీ, వైవాహిక బంధం సాఫీగా జరగలేదు. సంసారాలు సాఫీగా సాగుతాయి. కారణాలు తెలియదు కానీ, ఆమె కాపురం మాత్రం అనుకున్న విధంగా సాగలేదు. భర్తతో అభిప్రాయ భేదాలు తలెత్తాయి. విడిగా ఉండాలనుకున్నారు. విడిపోవాలని నిర్ణయించుకున్నారు, విడాకులు తీసుకున్నారు. ఇప్పుడు ఎవరి బతుకులు వారివి. అయితే భర్త దూరమైనా సరే ఎలాగోలా జీవితాన్ని నెట్టుకుని వస్తున్న ఆమె జీవితంలోకి ఇద్దరు దంపతులు ప్రవేశించారు. వారి ఎంట్రీతో ఆమె జీవితం మారిపోయింది.. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి వస్తోంది..

పోలీసులు చెప్తున్న వివరాల ప్రకారం.. గొల్లపూడి ప్రాంతానికి చెందిన ఓ 31 ఏళ్ల మహిళ.. భర్తతో విడాకులు తీసుకుని జీవిస్తున్నారు. ఈమెకు అయోధ్య నగర్‌లో ఉండే రామలక్ష్మి అనే మహిళ పరిచయమైంది. మాటలతో మొదలైన పరిచయం కాస్తా నమ్మకంగా మారిపోయింది. ఈ మాటల మధ్యలోనే ఈ మహిళకు పెళ్లై, విడాకులు పొందిన సంగతిని రామలక్ష్మి తెలుసుకుంది. సానుభూతి మాటలు కురిపించింది. భర్తకు దూరమై ఈ సంఘంలో ఒంటరిగా బతకడం చాలా కష్టమంటూ సానుభూతి ప్రదర్శించింది రామలక్ష్మి. జీవితం సాఫీగా గడవాలంటే ప్రభుత్వ ఉద్యోగం ఉంటే మంచిదని కల్లబొల్లి కబుర్లు చెప్పింది. తన భర్త సాంబశివరావు సివిల్ ఇంజనీర్ అని.. అతనికి మంచి పరిచయాలు ఉన్నాయని రామలక్ష్మి నమ్మబలికింది. తన భర్తకు ఉన్న పరిచయాలతో సెక్రటేరియట్లో ఉద్యోగం ఇప్పిస్తామని ఆశ చూపించింది. దీంతో రామలక్ష్మి మాయమాటలకు వివాహిత పూర్తిగా బుట్టలో పడిపోయింది.

సచివాలయంలో ఉద్యోగం ఇప్పిస్తామని అనగానే.. ఈ ఏడాది మార్చి నెలలో రూ.6 లక్షలు రామలక్ష్మి, సాంబశివరావు దంపతులకు వివాహిత చెల్లించింది. ఆ తర్వాత పంచాయత్‌రాజ్ శాఖలో ఆమెకు.. జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చినట్లు దంపతులు ఇద్దరూ అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఈ అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకుని ఉద్యోగంలో చేరడానికి వెళ్లిన వివాహితకు ఊహించని షాక్ తగిలింది. ఆ అపాయింట్‌మెంట్ లెటర్ పరిశీలించిన అధికారులు.. అది బోగస్ అని తేల్చారు. దీంతో ఈ విషయమై వివాహిత రామలక్ష్మి దంపతులను నిలదీసింది. దీంతో ఏదో మాయమాటలు చెప్పి తప్పించుకో వాలనుకున్న దంపతులు.. ఎక్కడో తప్పు జరిగిందని.. మరో లక్ష ఇస్తే ఉద్యోగం వస్తుందని మళ్లీ ఆశ పెట్టారు. దీంతో వివాహిత మరో లక్ష రూపాయలను జులై పదో తేదీ చెల్లించారు. అలా మొత్తం ఏడు లక్షలు రూపాయలు చెల్లించినప్పటికీ ఎలాంటి ఉద్యోగం రాలేదు. రోజులేమో గడిచిపోతున్నాయి.

దీంతో ఆ మహిళ.. సాంబశివరావును గట్టిగా నిలదీయటంతో.. అతను ఆమె పట్ల అనుచితంగా ప్రవర్తించడం మొదలుపెట్టాడు. జాబ్ సిద్ధంగా ఉందని.. అయితే తన కోరిక తీరిస్తేనే ఉద్యోగం వస్తుందంటూ లొంగదీసుకునే ప్రయత్నం చేశాడు. దీంతో బాధితురాలు సోమవారం రాత్రి.. అజిత్‌సి ంగ్‌నగర్ పోలీసులను ఆశ్రయించారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రామలక్ష్మి, సాంబశివ రావులపై కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలెట్టారు.

# మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్లు

అమరావతి: రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. 3 ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. వారు జెఎసిగా ఏర్పడి ప్రభుత్వంతో సంప్రదింపులకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈమేరకు సీఎం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్ఠి సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని, జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం అని చంద్రబాబు చెప్పారు.. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం
రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించానని అన్నారు. అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం అన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం అని సీఎం చంద్రబాబు తెలిపారు. రైతులకు సంబంధించిన ప్రతి పనికి సిఆర్‌డిఎ అధికారులు డబ్బులు డిమాండ్ చేయడంపై విచారణ చేయిస్తాం అన్నారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమిని త్యాగం చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తారా అని మండిపడ్డారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది నాటికి అమరావతి నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది.. రాజధాని ప్రాంతంలో కాకుండా మిగిలిన ప్రాంతాల్లో లేఔట్స్ కి త్వరలోనే అనుమతి ఇస్తాం.. క్యాపిటల్ గెయిన్సు కు సంబంధించి కేంద్రం నుంచి అనుమతులు రావాల్సి ఉందన్నారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించాం.. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది.. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తాం.. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం.. త్వరలోనే ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తామని సూచించారు.

# శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

కొలంబో: దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా.. అనేక మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ
శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నా యన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.

# శుక్రమౌఢ్యమి ప్రవేశంతో శుభకార్యాలకు సెలవు

## ఫిబ్రవరి వరకు ముహూర్తాలు లేవంటున్న పండితులు

తిరుమల: గ్రహాల గమన స్థితిని బట్టి ఇప్పుడు శృక్ర మౌఢ్యమి నడుస్తోంది. దీంతో శుభకార్యాలకు తావు లేదు. సాధరణంగా డిసెంబర్‌లో మళ్లీ మంచి ముహూర్తాలు వచ్చేవి కానీ ఈ యేడు అలాంటి అవకాశం లేదు. ఈసారి దాదాపు మూడు నెలల పాటు శుభ ముహూర్తాలు లేవని పండితులు సెలవిస్తున్నారు. ఈనెల 26న మార్గశిర మాసం శుద్ధ షష్ఠి నుంచి ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి మాఘ బహుళ అమావాస్య ఫిబ్రవరి 17 వరకూ కొనసాగనుంది. దీంతో సుమారు 84 రోజుల పాటు శుభకార్యాలకు ముహూర్తాలు లేవు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఒక గ్రహం సూర్యుడి కిరణాలలో కనుమరుగై పోవడాన్ని మౌఢ్యమి అంటారు. దీనినే వాడుక భాషలో మూఢమి అంటే చీకటి అంటారు. శుభకార్యాలకు గురుడు ఎంత ప్రధాన కారకుడో శుక్రుడూ అంతే ప్రభావం కలవాడు. గ్రహశక్తులు బలహీనమవడంతో శుక్ర గ్రహం సూచించే ఫలితాలు అంతగా అనుకూలంగా ఉండవు. శుక్రుడు బలహీనం అయితే సంబంధాలు, వివాహ జీవితం, ఆర్థిక స్థిరత్వంలో ప్రతికూలతలు ఏర్పడతాయని జ్యోతిషులు చెబుతున్నారు. అందుకే శుక్ర మౌఢ్యం ఉన్న కాలంలో శుభకార్యాలు జరిపించడం శుభసూచకం కాదని సూచిస్తున్నారు. మార్గశిర, మాఘ, ఫాల్గుణ మాసాల్లో శుభకార్యాలు అధికంగా జరుగుతాయి. అయితే.. ఈసారి మార్గశిరంలో ఒకటి, రెండు ముహూర్తాలే ఉండగా.. పుష్యం శూన్య మాసం అవుతుంది. ఇక మాఘంలోనూ ఒక్క మూహూర్తం లేకపోవడం గమనార్హం. గృహ ప్రవేశాలకు అనుకూలమైన రథ సప్తమి, సరస్వతి జన్మదినమైన వసంత పంచమి మహామాఘ్‌గా కీర్తించబడే మాఘ పౌర్ణమి వంటి తిథులూ ఈసారి మూఢంలోనే కలిసిపోయాయి.

# కర్నాటకలో మళ్లీ రాజకీయ సెగ




బెంగళూరు: కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించారు.అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్ధరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్దారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యనించారు. అయితే, అదే సమయంలో పార్టీ హై కమాండ్
నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పుకొస్తున్నారు. దీంతో ఈ ఇప్పుడు ఈ అంశం మీద అందరి దృష్టీ పడింది. మరోవైపు, ఢిల్లీలో సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో స్ట్రాటజీ గ్రూప్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఇరువురు నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సమావేశంలో పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయం కర్నాటక రాజకీయాల్ని కొత్త మలుపు తిప్పవచ్చు. దీంతో వీరి
భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. కెసి వేణుగోపాలు ఆదేశంతో తాము ఇద్దరం భేటీ అయ్యామని డిప్యూటి సిఎం డికె శివకుమార్ చెప్పారు. తాము 2028 ఎన్నికల గురించి చర్చించామని సిఎం సిద్దరమాయ్య అన్నారు. ఈ భేటీ అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ÷నైల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు



హైదరాబాద్: గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020-2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు




హైదరాబాద్: డిజిటల్ అరెస్ట్ పేరుతో దేశవ్యాప్తంగా పెరుగుతున్న కొత్త రకం సైబర్ మోసాల నేపథ్యంలో హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ యూనిట్ తాజాగా ప్రజలకు ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. ఇలాంటి మోసాలు హైదరాబాద్‌లో కూడా విస్తరిస్తున్నాయి. నకిలీ పోలీస్, సీబీఐ, ఈడీ, కస్టమ్స్, లేదా కోరియర్ కంపెనీల అధికారులుగా నటిస్తూ కాల్ చేసే మోసగాళ్లు, మనీ లాండరింగ్, టెర్రరిజం, నార్కోటిక్స్ కేసులు, ట్రాఫికింగ్ వంటి తీవ్ర నేరాల్లో కేసులు నమోదయ్యాయని చెప్పి ప్రజలను భయపెట్టి డబ్బు లాక్కోవడం ఈ స్కాం కీలక లక్ష్యంగా పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి కాల్స్ ద్వారా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. బాధితులకు వీడియో కాల్ లేదా ఫోన్ ద్వారా అరెస్ట్ చేస్తున్నాం అని నటిస్తూ, ఖాతాలను ఫ్రీజ్ చేస్తామని, వారెంట్లు జారీ అయ్యాయని నమ్మించి మోసం చేస్తారని హెచ్చరించారు. మోసగాళ్లు తమ కుట్రను బలపరచేందుకు నకిలీ వారెంట్లు, లేఖలు వంటి కట్టుకథల డాక్యుమెంట్లు తయారు చేసి పంపిస్తారు. అనుమానం లేకుండా ఉండేందుకు కుటుంబ ప్రతిష్టకు హాని కలుగుతుందని చెప్పి ఒత్తిడి పెంచుతారు. కేసు నుండి బయటపడాలంటే భారీ మొత్తం డబ్బు సేకరించి సుప్రీం కోర్టుకు డిపాజిట్ చేయాలి అని చెప్పి వెంటనే ట్రాన్స్ఫర్ చేయిస్తారు. కుటుంబ సభ్యులకు చెప్పొద్దని హెచ్చరిస్తూ సోషల్ ఇంజినీరింగ్ పద్ధతులను వినియోగిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సైబర్ క్రైమ్ యూనిట్ ప్రజలకు స్పష్టమైన సూచనలు ఇస్తోంది.. డిజిటల్ అరెస్ట్ అనే దాంట్లో ఏమీ లేదు. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్, లేదా వీడియో కాల్ ద్వారా అరెస్ట్ చేయరు. కాలర్ స్పూఫ్ చేయబడవచ్చు కాబట్టి ఏ అధికారిక కాల్ వచ్చినా వెంటనే నమ్మేయకూడదు. పాన్, ఆధార్, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని ఎవరితోనూ పంచకూడదు. అనుమానం వచ్చిన వెంటనే కాల్‌ను కట్ చేసి, కాలర్ ఇచ్చిన నంబర్లకు తిరిగి కాల్ చేయకుండా, స్థానిక పోలీస్ స్టేషన్ లేదా ప్రభుత్వ అధికారిక హెల్ప్‌లైన్‌ద్వారా మాత్రమే ధృవీకరించాలి. మెసేజ్లు, స్క్రీన్‌షాట్లు, కాల్ లాగ్స్ వంటి సాక్ష్యాలను భద్రపరచడం కూడా చాలా ముఖ్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి మోసాలు ఎదురైనపుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయాలని లేదా ఫిర్యాదు చేయాలని సూచించారు. తాజా అప్డేట్ల కోసం హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ అధికారిక సోషల్ మీడియా పేజీలను,ఖాతాలను ఫాలో కావాలని చెప్పారు. డిజిటల్ ప్రపంచం వేగంగా మారుతున్న కొద్దీ మోసగాళ్ల పద్ధతులు కూడా అధునాతనంగా మారుతున్నాయి. ఒక్క ఫోన్ కాల్, ఒక్క మెసేజ్ కూడా భారీ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు.

# రాజకీయ పార్టీల నిబద్ధతకు పరీక్ష !

రాజకీయాల్లో సంకల్ప బలం ముఖ్యం. తమతో పాటు బడుగుబలహీన వర్గాలను ముందుకు తీసుకుని వెళ్దామన్న ప్రయత్నం చేయాలి. ఎంతసేపు వారే పల్లకి మోయాలన్న ఫ్యూడల్ భావాలను వీడాలి. పల్లకి ఎక్కే అవకాశం వారికి కూడా కల్పించాలి. వారినీ సానబెట్టి రాటదేలేలా చేయాలి. స్థానిక ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ల అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. ఇదే అదనుగా కాంగ్రెసేతర పార్టీలు కాంగ్రెస్‌ను తిట్టిపోస్తూ రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నాయి. నిజానికి రాజకీయంగా లబ్ది పొందాలంటే ఆయా వర్గాల్లో పట్టును సాధించాలి. అందుకు పార్టీ పరంగా ఆయా వర్గాలను ముందుకు తీసుకుని వెళ్లాలి. హైకోర్టు తీర్పు తరవాత గత్యంతరం లేని పరిస్థితు ల్లో ప్రభుత్వం పాతపద్దతిలోనే స్థానిక ఎన్నికలకు సిద్దం అయ్యింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. రిజర్వేషన్లు ఉంటేనే బిసిలను, ఎస్సీ,ఎస్టీలను ఆదరించడం కాదు...లేకున్నా వారికి రాజకీయంగా ప్రవేశం కల్పించాలి. ఇప్పుడు రాజకీయ పార్టీలు అదేపనిగా పాత వ్యవహారాలను తవ్వుతూ పోకుండా తమ పార్టీ పరంగా బిసిలు, ఎస్సీలు, ఎస్టీలను రాజకీయాంగా పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయాలి. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టగానే ఎందరో ఎస్సీలు, ఎస్టీలు, బిసిలకు టిక్కెట్లు ఇచ్చి రాజకీయంగా వారికి అండగా నిలిచారు. అనామకులు ఎందరో రాజకీయంగా తెరపైకి చ్చారు. గుంటూరులో కాంగ్రెస్ దిగ్గజం ఆచార్య ఎన్‌జి రంగా లాంటి వారు అనామకుడి చేతిలో ఓటమి చెందారు. అలా ఆనాడు ఎన్టీఆర్ సృష్టించిన ప్రభంజనంలో మహామహులు ఓటమి చెందారు.

కొత్త తరం రాజకీయాల్లోకి వచ్చింది. అలా రాజకీయాల్లోకి వచ్చి నిలదొక్కుకున్న వారు నిలదొక్కుకున్నారు. ఆ తరవాత అదే ఒరవడి సాగింది. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బడుగు, బలహీనవర్గాల రాజకీయ ప్రవేశాలకు నాంది పలికింది. కుల ప్రాతిపదికను మొదటి కమిషన్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తే, కులాన్ని ఒక సూచికగా తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం మండల్ కమిషన్ తీర్పులో స్పష్టం చేసింది. 1992లో ఇందిరా సహానీ కేసులో సుప్రీంకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని ఇచ్చిన తీర్పు ఫలితంగా తమిళనాడు సహా ఎన్నో రాష్ట్రాల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. చివరికి ఇందిరా సహానీ కేసు కూడా పరీక్ష ఎదుర్కొనక తప్పలేదు. తమిళనాడు 69శాతం రిజర్వేషన్లు కల్పించినప్పటికీ సుప్రీంకోర్టు విధించిన పరిధి వల్ల సందిగ్ధత ఏర్పడింది. దీంతో అసెంబ్లీలో ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, 69శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేట్టు, సుప్రీంకోర్టు విధించిన 50శాతం పరిధి నుండి రక్షణ పొందడానికి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చేట్టుగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పావులు కదిపారు. అయితే ఇదంతా అసెంబ్లీ, పార్లమెంట్ వ్యవహారాల్లో పోరాడాల్సిన అంశం. అప్పటి వరకు ఈ వర్గాలను దూరం చేసుకోవడం తగదు. నిజానికి ఈ వర్గాలను దగ్గరకు చేసుకునేందుకు ఇదో మహత్తర అవకాశంగా రాజకీయ పార్టీలు భావించాలి.

సర్పంచ్ పదవి అన్నది ఎవరైనా రాజకీయంగా ఎదగడానికి పరమపద సోపానం లాంటిది. యువతను రాజకీయాల్లో ఆహ్వానిం చేందుకు, గ్రామాలను అభివృద్దిలో నిలిపేందుకు ఇదో మంచి అవకాశం. అధికార కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు సర్పంచ్ ఎన్నికల్లో వివిధ కులవర్గాలకు చెందిన సమర్థులైన యువతను నిలపాలి. చదువున్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ రాజకీయాలను ప్రోత్సహించాలి. అందుకు రిజర్వేషన్లు లేనిచోట్ల ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలను నిలబెట్టాలి. వారంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశం వస్తుంది.దీంతో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ప్రాతిపదిక వస్తుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాత రిజర్వేషన్లతోనే పంచాయతీ ఎన్నికలను నిర్వహించక తప్పడం లేదు.

# విశాఖ హోటళ్లలో దారుణం



విశాఖపట్టణం: పర్యాటక నగరంగా పేరుగాంచిన విశాఖపట్నంలో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు కస్టమర్ల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పేరుకు మాత్రమే హంగులతో ఆకర్షిస్తూ, లోపల మాత్రం రోజుల తరబడి నిల్వ ఉంచిన పాచిపోయిన ఆహారాన్ని వేడి చేసి వడ్డిస్తున్నారు. రుచి కోసం రకరకాల రంగులు, హానికరమైన రసాయనాలు కలుపుతూ ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎన్నిసార్లు తనిఖీలు చేపట్టినా యాజమాన్యాల తీరు మారకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి హోటళ్ల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తాము తినే పదార్థాలు తాజావా కాదా అని నిర్ధారించుకోవాలని హచ్చరించారు. నగరంలో హోటళ్ల అరాచకం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, ఆహార భద్రతా ప్రమాణాల శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో అధికారులకు కళ్లు బైర్లు కమ్మే దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. దాదాపు ఏ రెస్టారెంట్ చూసినా కల్తీగా మారిపోయింది. ఈ ఏడాది ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన విస్తృత తనిఖీల్లో 40 హోటళ్లు, రెస్టారెంట్లలో కిలోల కొద్దీ నిల్వ ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా 17 హోటళ్లలో అత్యంత దారుణ స్థితిలో ఉన్న ఆహారాన్ని గుర్తించి, వాటిపై కేసులు నమోదు చేశారు. అక్కయ్యపాలెంలోని నరసింహ నగర్ లో ముంతాజ్ హోటల్ ఈ ఏడాది జూన్ నెలలో జరిపిన తనిఖీల్లో ఇక్కడ కుళ్లిపోయిన కోడిగుడ్లు, చికెన్, చేప, రొయ్య వంటకాలను గుర్తించారు. హోటల్‌పై కేసు కూడా నమోదు చేశారు. అలాగే, ఏంవీపీ కాలనీలో గల ఆహా ఏమి రుచులు రెస్టారెంట్ లో ఆగస్టు 22న జరిపిన దాడుల్లో ఈ రెస్టారెంట్లో నాలుగైదు రోజులకు మించి నిల్వ ఉన్న 85 కిలోల చికెన్, మటన్, రొయ్యలు, చేపలను అధికారులు గుర్తించారు.




# తరుణ్ భాస్కర్ ఓం శాంతి శాంతి శాంతిః

తనపై పెత్తనం చెలాయించే భర్తకి ఓ భార్య ఎలా బుద్ధి చెప్పింది.. అతడి అహంకారాన్ని ఎలా అణిచింది అనే నేపథ్యంలో సాగే కథ 'ఓం శాంతి శాంతి శాంతిః'. తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన ఈ సినిమాని ఏఆర్ సజీవ్ తెరకెక్కించారు. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. బ్రహ్మాజీ, సురభి ప్రభావతి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 30న థియేటర్లలోకి రానుంది.

# ఇరుముడితో రవితేజ కొత్త మూవీ



మాస్ మహారాజ్ రవితేజ కెరీర్ గత కొన్నేళ్లుగా ఆశించిన స్థాయిలో సాగడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, ప్రేక్షకుల్లో ఆ సినిమాలు పూర్తి సంతృప్తిని కలిగించలేకపోయాయి. మాస్ ఇమేజ్‌కు కాస్త విరామం ఇచ్చి, క్లాస్ టచ్‌తో చేసిన 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' కూడా సంక్రాంతి బరిలో పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. దీంతో రవితేజ తదుపరి ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ క్రమంలోనే ఆయన దర్శకుడు శివ నిర్వాణతో చేతులు కలిపారు. ఈ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి'. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. అయ్యప్ప స్వామి మాలధారణలో రవితేజ కనిపించిన లుక్ సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకుంది. పోస్టర్ చూసిన వెంటనే ఒక డివోషనల్ ఫీల్, పాజిటివ్ వైబ్స్ కలుగుతున్నాయన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయ్యప్ప మాలధారణలో ఇరుముడికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ఈ సినిమాలో ఎమోషనల్‌గా, డీప్‌గా చూపించబోతున్నారని సమాచారం. సెన్సిటివ్, క్లాస్ కథనాలతో పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈసారి డివోషనల్ టచ్‌తో కథను తెరకెక్కిస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. మాస్‌కు భిన్నంగా, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా ద్వారా రవితేజ కొత్త ఇమేజ్‌ను ఆవిష్కరించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రానికి జీ.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. 'ఇరుముడి' రవితేజ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్నది అభిమానుల్లోనూ ఆసక్తి పెరుగుతోంది.

# 30న వస్తున్న విజయ్ సేతుపతి గాంధీ టాక్స్




టాకీ యుగం ప్రారంభమైన తర్వాత వచ్చిన అతి తక్కువ ప్రయోగాత్మక చిత్రాల్లో 'పుష్పక విమానం' ఒకటి. ఆ కోవలో మళ్లీ ఇన్నేళ్ల తర్వాత మూవీ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది 'గాంధీ టాక్స్'. విజయ్ సేతుపతి, అదితీరావ్ హైదరీ, అరవింద్ స్వామి ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రమిది. కిశోర్ పాండురంగ్ బేలేకర్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై ప్రశంసలు అందుకుందీ సినిమా. ఈ నెల 30న థియేటర్లలో విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.



# ఖైదీ-2పై అనుమానలొద్దన్న లోకేశ్

ఎవరూ ఊహించని విధంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ తో కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో, కార్తితో చేయాల్సిన 'ఖైదీ 2'ను లోకేశ్ ఆపేశారంటూ ఇటీవల రూమర్స్ వచ్చాయి. వాటిపై దర్శకుడు స్పందించారు. చెన్నైలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన క్లారిటీ ఇచ్చారు. అల్లు అర్జున్ సినిమా తర్వాత 'ఖైదీ 2'నే తెరకెక్కిస్తానని వెల్లడించారు. ఖైదీ-2 ఉంటుందని, అనుమానాలు వద్దన్నారు.

# సెలెక్టెడ్‌గానే ఐటమ్ సాంగ్స్ చేస్తా: రష్మిక




ఒకప్పుడు సినిమాల్లో ఐటం పాట అంటే ప్రత్యేకంగా ప్రొఫెషనల్ డాన్సర్లే గుర్తొచ్చేవారు. ఆ పాటల్లో వాళ్లు కనిపిస్తేనే హిట్ అనే స్టాండర్డ్ ఉండేది. కానీ కాలం మారింది. ఇప్పుడు అదే సినిమాలో హీరోయిన్‌గా నటించిన నటీమణులే ఐటం సాంగ్స్‌లోనూ స్టెప్పులేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఒకే సినిమాలో హీరోయిన్ పారితోషికంతో పాటు స్పెషల్ సాంగ్ ఫీజు కూడా అందుకుంటూ డబుల్ లాభం పొందుతున్నారు. ఈ ట్రెండ్‌కు అనుగుణంగానే గత కొన్నేళ్లుగా సమంత, కాజల్ అగర్వాల్, తమన్నా, పూజా హెగ్డే, శ్రీలీల వంటి స్టార్ హీరోయిన్లు ఐటం పాటల్లో కనిపించి సెన్సేషన్ క్రియేట్ చేశారు. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ ఇదే ట్రెండ్ బలంగా కొనసాగుతోంది. ముఖ్యంగా పెద్ద సినిమాల్లో ఐటం సాంగ్ అంటే స్టార్ హీరోయిన్ ఉండాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలోనే 'నేషనల్ క్రష్'గా గుర్తింపు పొందిన రష్మిక మందన్నా కూడా ఈ దారిలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ డెబ్యూ 'గుడ్‌బై'లో నటిగా మెప్పించిన ఆమె, తర్వాత వచ్చిన 'థామా' చిత్రంలో నటనతో పాటు స్పెషల్ సాంగ్‌లోనూ తనదైన స్టైల్‌లో ఆకట్టుకుంది. ఆ పాట తర్వాత రష్మికపై ఐటం భామగా కూడా డిమాండ్ పెరిగింది. దర్శక, నిర్మాతలు 'హీరోయిన్‌గా తీసుకున్నా, ఐటం సాంగ్‌కు కూడా ఒప్పించొచ్చు' అనే ధీమాతో ఆమె వైపు చూస్తున్నారనే టాక్ వినిపించింది. కానీ ఇదే సమయంలో రష్మిక ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. తాను నటిగా అయినా, ఐటం భామగా అయినా కేవలం ఇద్దరు దర్శకుల సినిమాల్లో మాత్రమే స్పెషల్ సాంగ్స్ చేస్తానని, అంతకుమించి ఈ విషయంలో చాలా సెలెక్టివ్‌గా ఉంటానని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా రష్మికపై భారీ ఆశలు పెట్టుకున్న కొంతమంది దర్శకులు ఈ షరతులతో కాస్త నిరాశకు గురైనట్లు సమాచారం. తెలుగులో లేడీ ఓరియెంటెడ్ సినిమా 'మైసా'లో కీలక పాత్రలో నటిస్తుండగా, విజయ్ దేవరకొండ 14వ సినిమాలోనూ హీరోయిన్‌గా ఎంపికైంది. మరోవైపు బాలీవుడ్‌లో 'కాక్‌టెయిల్ 2' వంటి పెద్ద ప్రాజెక్ట్‌లో నటిస్తోంది. నటిగా, డాన్సర్‌గా తనను తాను విభిన్నంగా ప్రెజెంట్ చేసుకుంటూనే, అవసరమైతేనే ఐటం పాటలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలన్నదే రష్మిక స్టాటజీగా కనిపిస్తోంది.



# మరోసారి పోలీసు అధికారిణిగా.. రాణిముఖర్జీ

మహిళల అక్రమ రవాణా.. కిడ్నాప్ లాంటి అంశాలతో రూపొంది మంచి హిట్ బొమ్మ అనిపించుకున్నాయి 'మర్దానీ' చిత్రాలు. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్ రాజ్‌ఫిల్మ్స్ నిర్మించిన ఈ సినిమాలు ఇప్పటికే రెండు భాగాలుగా విడుదలై ప్రేక్షకుల్ని మెప్పించాయి. తాజాగా ఈ ఫ్రాంఛైజీలో 'మర్దానీ 3' రాబోతోంది. రాణి ముఖర్జీ మరోసారి పోలీసు అధికారిణి శివానీ రాయ్ పాత్రలో కనిపించనున్నారు. జనవరి 30న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



# మయసభ 30న విడుదల

'తుంబాడ్' వంటి వైవిధ్యమైన కథతో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన దర్శకుడు రాహి అనిల్ బార్వే. ఇప్పుడు మరో సరికొత్త కథాంశంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఆయన దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం 'మయసభ'. జావేద్ జాఫ్రీ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జనవరి 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'బంగారం వేటకు మీకు స్వాగతం' అంటూ చిత్ర బృందం విడుదల చేసిన ప్రచార చిత్రం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. వీణా జామ్కర్, దీపక్ దామ్లే తదితరులు నటిస్తున్నారు.



# చిత్రపరిశ్రమకు వచ్చే వారిని ప్రోత్సహించాలి

ఇక్కడ కాస్ట్ కౌచింగ్ అంటూ ఏదీ లేదు

సినిమా ఇండస్ట్రీలోకి వచ్చి పనిచేస్తానని ఏ ఆడబిడ్డ, మగబిడ్డ అయినా అంటే వారిని ప్రోత్సహించి పంపాలని, తెలుగు సినీ ఇండస్ట్రీ గొప్పదని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. జీవితాంతం ప్రేక్షకులను అలరిస్తూనే ఉంటానని తెలిపారు. ఆయన కీలక పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు' భారీ విజయాన్ని అందుకుని రూ.300 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఈ సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో చిరంజీవి మాట్లాడారు. మళ్లీ విజయోత్సవాలను జరుపుకొనే వైభవాన్ని తీసుకొచ్చిన ఘనత దర్శకుడు అనిల్ రావిపూడికి దక్కుతుంది. ఇంతటి ఘన విజయాన్ని అందించిన తెలుగు సినీ ప్రేక్షకులకు ధన్యవాదాలు. సినిమా టీమ్ విజయానందాన్ని అనుభవిస్తుంటే, నాకూ సంతోషంగా ఉంది. అనిల్‌ను చూస్తుంటే రాఘవేంద్ర రావుగారు గుర్తుకు వచ్చేవారు. రోజూ సెట్‌లో వినోదాన్ని పంచేవారు. ఈ మూవీ షూటింగ్‌కు వెళ్తుంటే ఎంతో ఆనందంగా ఉండేది. ప్రతి సినిమా కష్టపడి పనిచేస్తాం. కానీ, కొన్ని సినిమా ఫలితాలు ఉత్సాహాన్ని ఇస్తాయి. అలాంటిదే ఈ మూవీ. ఈ సంక్రాంతికి దాదాపు అన్ని సినిమాలను ఆదరించారు. సినిమాలో వెంకీ ఉండాలని కోరుకున్నా. దాన్ని అనిల్ సాకారం చేశాడు. ఎంత పెద్ద స్టార్‌నైనా హ్యాండిల్ చేసే సామర్థ్యం అనిల్ రావిపూడికి ఉంది. మళ్లీ అనిల్‌తో చేసే అవకాశం మా ఇద్దరిలో ఎవరికి వస్తుందో చూడాలి.' ఇక నా కుమార్తె ఇండస్ట్రీలోకి వస్తానంటే ప్రోత్సహించిన తొలి వ్యక్తి మా అబ్బాయి రామ్‌చరణ్. 'రంగస్థలం' కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేసింది. కష్టం ఒక్కటే ఆయుధమని తెలుసుకున్న వ్యక్తి నా కుమార్తె సుస్మిత. సినీ ఇండస్ట్రీ అద్దంలాంటిది. మనం ఎలా ఉంటామో అలాంటి ఫలితాన్నే ఇస్తుంది. ఎవరైనా సరే సినీ ఇండస్ట్రీలోకి వస్తానంటే వారిని ప్రోత్సహించాలన్నారు.. క్యాస్టింగ్ కౌచ్‌లాంటివి ఉండవు. నువ్వు ప్రొఫెషనల్‌గా ఉండాలి. కొత్త టాలెంట్‌కు ఎప్పుడూ ప్రోత్సాహం లభిస్తూనే ఉంటుంది. ఇందులో చేసిన ప్రతి నటుడు, సాంకేతిక నిపుణుడు ఎంతో ఉత్సాహంగా నటించారు.



# నీల్-ఎన్టీఆర్ కాంబినేషన్ డ్రాగన్ తుదిదశకు షూటింగ్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ పాన్-ఇండియన్ సినిమా పై తాజాగా క్రేజీ అప్‌డేట్ బయటికి వచ్చింది. వర్కింగ్ టైటిల్: డ్రాగన్ పేరుతో ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో దూసుకుపోతోంది. తాజాగా ఈ సినిమా ప్రస్తుత షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో విజయవంతంగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో ఎక్కువగా నైట్ ఎఫెక్ట్‌తో నైట్ షూటింగ్ నిర్వహించారని టాక్. తదుపరి షెడ్యూల్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ అంటేనే భారీ యాక్షన్, డార్క్ టోన్, పవర్‌ఫుల్ ఎలివేషన్లు గుర్తుకు వస్తాయి. అదే ఫార్ములాను ఈసారి ఎన్టీఆర్ స్థాయికి మించి చూపించేందుకు దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా ప్యూర్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో యాక్షన్ సీక్వెన్సులు అత్యంత ఇంటెన్స్‌గా ఉండబోతున్నాయట. ఎన్టీఆర్ కెరీర్‌లోనే బెస్ట్ యాక్షన్ రోల్స్‌లో ఇది ఒకటిగా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన అన్ని సినిమాల్లోకెల్లా ఇదే బెస్ట్ మూవీ అవుతుందన్న అంచనాలు బలంగా ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను టాలీవుడ్‌లో టాప్ ప్రొడక్షన్ హౌసెస్‌గా గుర్తింపు పొందిన మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి నిర్మిస్తున్నాయి. భారీ బ్జెట్‌తో, పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.